సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

సోమవారం • 26 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 210 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



అనంతలోకాలకు

శ్రీదేవి ఇక లేరు

అతిలోకసుందరి





ఆమె అందం..నవ్వులు అపూర్వం. ఆమె నటన అనిర్వచనీయం. ఆమె హావభావాలు అద్భుతం. శ్రీదేవి.. ఈ పేరు అందానికి పర్యాయ పదం. అందం అంటే శ్రీదేవినే. అపురూప సౌందర్యం ఒక్కటే కాదు, అద్వితీయ నటన ఆమె ట్యాలెంట్. ముఖకవళికలే కాదు, ఆమె స్వరం కూడా సుమధురమే. భాష ఏదైనా.. ఆ భాషలోని మాధుర్యాన్ని తన డైలాగ్‌లతో రక్తికట్టించేది. పదహారేళ్ల వయసే కాదు, శ్రీదేవి ఎప్పుడూ ఎనర్జిటిక్. ఆ చూపులు..ఆ నవ్వులు..ఆ చార్మింగ్ అందాలను.. ఫిల్మ్ లవర్స్ మిస్సవుతున్నారు. శ్రీదేవి మరణవార్తతో యావత్ సినీ ప్రపంచం, అభిమానులు షాక్‌కు గురయ్యారు. అర్ధరాత్రి ఆమె యూఏఈలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. దుబాయ్‌లో ఆమె తన బంధువు మోహిత్ మార్వాహ్ వివాహానికి హాజరయ్యారు. కుటుంబసభ్యులతో దుబాయ్‌కు వెళ్లిన ఆమె తీవ్రమైన గుండెపోటుతో పెళ్లి వేడుకలో కుప్పకూలిపోయారు. కొద్దిసేపటికే ఆమె ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని బోని కపూర్ సోదరుడు సంజయ్ కపూర్ ధ్రువీకరించారు. మరి కాసేపట్లో ఆమె తుదిశ్వాస విడవబోతోంది అని ఎవరూ ఊహించలేదు. శ్రీదేవి మరణించిన సమయంలో భర్త బోని కపూర్, కూతురు ఖుషి పక్కనే ఉన్నారు.

శ్రీదేవి జననం :

1963 ఆగష్టు 13న తమిళనాడులోని శివకాశిలో శ్రీ అమ్మ యాంగర్ అయ్యప్పన్, రాజేశ్వరి దంపతులకు శ్రీదేవి జన్మించింది. శ్రీదేవి అసలు పేరు 'శ్రీ అమ్మా యాంగేర్ అయ్యపాన్'. తమిళ్, తెలుగు, మళయాళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటించిన ఆమె తనకంటూ ఓ పత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. 1975 చిన్నతనంలో తునాయివన్ సినిమాతో సినీ రంగంలోకి ప్రవేశించిన శ్రీదేవి.. భారతదేశంలోని గొప్ప నటీమణుల్లో ఒకరిగా ఎదిగారు. తెలుగులో శ్రీదేవి తొలి చిత్రం 'మా నాన్న నిర్దోషి'. తెలుగు తెరపై అగ్రహీరోలందరితోనూ ఆడిపాడి అతిలోకసుందరిగా వెలుగొందారు. తెలుగులో 85, హిందీలో 71, తమిళంలో 72, మళయాళంలో 26, కన్నడంలో 6 చిత్రాల్లో నటించారు. 2017లో చివరిగా 'మామ్' చిత్రంలో నటించారు. తన కెరీర్‌లో 15 ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందుకున్నారు. బాలీవుడ్‌లో తెరంగేట్రం తర్వాత 1996లో బోనీ కపూర్‌ను వివాహం చేసుకున్నారు. శ్రీదేవి-బోనికపూర్ దంపతులకు జాన్వీ, ఖుషిలు ఉన్నారు. పెద్దమ్మాయి జాహ్నవి తొలి చిత్రం చిత్రీకరణ దశలో ఉంది.

సినీ రంగానికి శ్రీదేవి అందించిన సేవలకు గుర్తుగా 2013లో భారత ప్రభుత్వం శ్రీదేవికి పద్మ శ్రీ పురస్కారాన్ని ప్రధానం చేసింది. కాగా, నాలుగు సార్లు ఉత్తమనటిగా, రెండుసార్లు స్పెషల్ జ్యూరీ లభించాయి. ఇందులో తెలుగులో ఆమె నటించిన 'క్షణక్షణం' చిత్రానికి ఉత్తమ నటిగా నంది అందుకున్నారు. అంతేకాకుండా ప్రముఖ ఆంగ్ల టీవీ ఛానెల్ సీఎన్ఎన్-ఐబీఎన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన 'ఇండియాస్ గ్రేటెస్ట్ యాక్ట్రెస్ ఇన్ 100 ఇయర్స్'గా శ్రీదేవి ఎంపికయ్యారు.

భారతీయ సినిమా..శ్రీదేవి ప్రత్యేకం

భారతీయ సినిమా ఎంతోమంది హీరోయిన్లను చూసి ఉండొచ్చు. కానీ శ్రీదేవి మాత్రం వాళ్లందరిలోనూ ప్రత్యేకం. ఇప్పటి తరం హీరోయిన్లు కూడా ఆమె అందాన్ని చూసి కుళ్లుకోవడం ఖాయం. అందం, అభినయం, అమాయకత్వం.. అన్నీ కలగలిస్తేనే శ్రీదేవి. నాలుగు సినిమా ఇండస్ట్రీలను రెండు దశాబ్దాల పాటు ఏలడమంటే మాటలు కాదు. ఎన్టీఆర్ సరసన హీరోయిన్‌గా నటించింది.. బాలయ్యతోనూ స్టెప్పులేసింది.. ఏఎన్నార్‌తో రొమాన్స్ చేసింది.. నాగార్జునతోనూ ఆడిపాడింది.. రెండు తరాలకు హీరోయిన్‌గా ఉండటం అంటేనే శ్రీదేవి గొప్పతనమేంటో అర్థం చేసుకోవచ్చు. ఆమె అందానికి ఫిదా కాని స్టార్ హీరో లేడంటే అతిశయోక్తి కాదు. నిజంగానే ఈ అందం దివి నుంచి భువికి వచ్చేందేమో అన్నట్లుగా అతిలోక సుందరి కేరక్టర్‌లో జీవించింది. ఆ అందానికి, అభినయానికి ఒకటా రెండా.. ఎన్నో నిదర్శనాలు. పదహారేళ్ల వయసులోని ఆమె అమాయకత్వం.. వసంతకోకిలగా ఆమె పలుకులు.. అతిలోక సుందరిగా ఆమె అభినయం.. ఇలా ఏ కేరక్టర్ చేసినా అందులో జీవించడం శ్రీదేవి ప్రత్యేకత. ఆమె అందాన్ని అభివర్ణించడానికి కవులు పదాల కోసం పరితపించాల్సి వచ్చింది. కానీ అంతటి అందం ఇప్పుడు మట్టిలో కలిసిపోయింది. 54 ఏళ్ల వయసులోనే మనల్ని విడిచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. ఆమె ఆత్మకు శాంతి కలగాలను మనస్ఫూర్తిగా

మిగతా 2లో ▶

శాస్త్రీయ పద్ధతిలో
గ్రోయిన్లను నిర్మించాలి
మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



గ్రోయిన్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి వీరభద్రరావు

కశింకోట, న్యూస్‌లీడర్ : శిథిలమైన గ్రోయిన్లను పూర్తిగా తొలగించి పునర్నిర్మాణం చేయాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. ఆదివారం మండలంలోని తేగాడ, ఉగ్గినపాలెం గ్రోయిన్లను ఆయన సందర్శించారు. శారదానది ఆయకట్టు కింద తేగాడ, గంటవానిపాలెం, పేరంటాలపాలెం, జోగారావుపేట, కొత్తపల్లి బుచ్చియ్యపేట, వెదురుపర్తి గ్రామాలలో రైతులు 3,600 ఎకరాల భూములు

మిగతా 3లో ▶

బీజేపీ, టీడీపీ మధ్య ప్రత్యక్ష పోరు

- ఇరు పార్టీల సంబంధాలు అంతంతమాత్రంగానే
- రాజీపడని ఇరుపక్షాల నాయకులు

విజయనగరం : జిల్లాలో బీజేపీ, తెలుగు దేశం పార్టీల మధ్య సంబంధాలు బెడిసి కొట్టాయా? ఇరుపక్షాల నాయకులు అమితుమీకి నిర్ణయించారా ఈ ప్రశ్నలకి సమాధానం అవుననే చెప్పాలి. ఇటీవల కాలంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో జిల్లాలో బిజెపి, తెలుగుదేశం

మిగతా 3లో ▶

ఒప్పందాల బాటలో...

- వివిధ దేశాల ప్రతినిధులతో ఎంవోయూలు
- ఐటీజీ డాష్‌బోర్డు ఆవిష్కరణ
- చంద్రబాబు ప్రసంగంతో ప్రారంభమైన రెండోరోజు సీఐఐ సదస్సు



విశాఖపట్నం, న్యూస్ లీడర్: విశాఖలో అట్టహాసంగా ఆరంభమైన భాగస్వామ్య సదస్సు రెండో రోజు సాదాసీదాగా సాగింది. వందల సంఖ్యలో ఒప్పందాలు సాగాయి. వేల కోట్ల పెట్టుబడుల నిర్ణయాలు జరిగాయి. వీటిలో ఎన్ని ఆచరణ రూపం దాలుస్తాయన్నది చెప్పకపోయినా, దేశ విదేశాల నుంచి వచ్చిన పారిశ్రామిక ప్రతినిధులు, అధికారులతో రెండో రోజు సదస్సు ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంతో ప్రారంభమైన సదస్సు సాయంత్రానికి ఆరు ప్లీనరీలు పూర్తిచేసుకుని వివిద ఎంవోయూలు కుదుర్చుకున్నారు. ఆదివారం జరిగిన భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు టెక్నాలజీ ఫర్ టుమారో చర్చా సదస్సును ఉద్దేశించి ఆయన కీ నోట్ అడ్రస్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతికపరంగా సాధించిన అభివృద్ధిని వివరించారు. రేపటి సాంకేతికతలు అంశంపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. టెక్నాలజీ ఉపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామన్నారు. అశాస్త్రియ పద్ధతిలో విభజింపబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి నాళ్లల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొందని, ఒక్కక్క సమస్యను అధిగమించడానికి తాను తీవ్రంగా శ్రమపడినట్టు తెలిపారు. తాను ఏర్పాటు చేసుకొన్నా విజన్ ప్రకారం 2050 నాటికి ఏపిని అన్ని రంగాలలో ప్రపంచలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తయారు చేయడం లక్ష్యమన్నారు. దాని కోసం శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం ఆకాశమే హద్దుగా కృషి చేస్తుందన్నారు. ప్రజాసాధికారిక సర్వే ద్వారా డేటాబేస్ తయారు చేశామన్నారు. ఇప్పటికి 4.3 కోట్ల మంది డేటాబేస్‌కు అనుసందానమయ్యారన్నారు. ప్రజలకు ఆధార్ లాగే భూములకు భూదార్ ఏర్పాటుచేసి 2.8 కోట్ల వ్యవసాయ భూమితోపాటు 0.50 అర్బన్, 0.85 శాతం గ్రామీణప్రాంతాల భూములను భూదార్‌లో నమోదు చేశామని దానిద్వారా ల్యాండ్ ట్యాంపరింగ్‌ని అరికట్టగలమన్నారు. 11 అంకెల భూదార్ నమోదువలన చాలా లాభాలున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రజాసంక్షేమాలన్నీ ఆన్‌లైన్లో నిక్షిప్తమయ్యా యని తెలిపారు. దీని వలన ఒక్కరూపాయి కూడా వృధా కాకుండా నేరుగా లబ్ధిదారునుకి చేరే వీలుంటుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలన్నీ కంప్యూటరీకరణ చేసి పేపర్‌లెస్ విదానాన్ని తీసుకొస్తామన్నారు. సచివాలయంలో 91 ప్రభుత్వ విభాగాలను రియల్‌టైం ఆఫీస్‌మేసేజ్‌మెంట్ ద్వారా సమీక్షించగలుగుతున్నామన్నారు. ప్రైమరీ, ఎడ్యుకేషన్, ఐటీ, పరిశ్రమలు, ల్యాండ్, ప్రజలు ఇలా ప్రతీఒక్కటీ ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నామన్నారు. 40 లక్షల ఎల్ఈడీ బల్బులను ఒక్కరూపాయి ఖర్చు

మిగతా 2లో ▶

మార్చి 2 నుంచి సినిమాలు బంద్

పార్టీ ప్రకటనలు వేయకపోవడంపై ఆందోళన

మాటవినని డిజిటల్ ప్రొవైడర్లపై ఎఫ్‌డీసీ మండిపాటు

అధిక ధరల సాకుతో నిరసన

అగ్రిమెంట్‌కు వ్యతిరేకంగా బయటకొచ్చేందుకు వ్యూహం

అమరావతి : సినిమా అంటేనే మనకు గుర్తుకొచ్చేది రీళ్లు. రీళ్ల బాక్సులు ద్వారా ప్రొజెక్టుపై సినిమా ఆడించేవారు. ఒకొప్పుడు సినిమా రిలీజప్పుడు నిర్మాత దగ్గర బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు

మిగతా 3లో ▶

జగమే మాయ!



ఒక్క గునపాం కూడా పడనివ్వం

- దొడ్డిదారిన లూలూ శిలా ఫలకం ప్రారంభం దుర్మార్గం
- అఖిలపక్ష సమావేశంలో నేతల హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న మళ్ల విజయప్రసాద్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: లూలూకు దారాదత్తం చేసే భూదోపిడీని విరమించుకోవాలని అఖిల పక్షాలు, ప్రజల వ్యతిరేకించిన దొడ్డిదారిన ముఖ్యమంత్రి పెట్టుబడుల సమావేశాల్లో శిలాఫలకం ఆవిష్కరించడం దుర్మార్గమని అఖిలపక్ష నాయకులు మండిపడ్డారు. నగరంలో కృష్ణ కాలేజి రోడ్డులో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ నగర పార్టీ అధ్యక్షులు డా. మళ్ళ విజయ ప్రసాద్ అధ్యక్షతన లూలూ భూములపై అఖిలపక్ష నేతల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న అఖిలపక్షం సమావేశంలో లూలూ ఒప్పొందాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ప్రారంభానికి సంబంధించి ఏ కార్యక్రమం చేసిన అడ్డుకుంటామని

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధములేదు. - మేనేజ్‌మెంట్

2

విశాఖపట్నం | సోమవారం 26-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

ఒక్క గునపాం కూడా పడనివ్వం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబుకు హెచ్చరించడం జరిగిందన్నారు. కాని నిన్న జరిగిన పెట్టుబడుల సమావేశంలో భాగంగా ఒక ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, వున్న వేదికపై ఏదైనా కార్యక్రమం నిర్వహించినప్పుడు ముందుగానే మినిట్ టూ మినిట్ షెడ్యూల్ రిలీజ్ చేయకుండా హుటాహుటినా లూలూకు కేటాయించిన స్థలానికి శిలాఫలకం అంతా దొంగదాటుగా ఎందుకు వేశారని ప్రశ్నించారు. ప్రజావసరాలు పాటుపడతాననే మాట్లాడే ముఖ్యమంత్రి ఎందుకు ప్రజాభిష్టానాన్ని వ్యతిరేకిస్తు నచ్చిన విధంగా ఏకపక్ష నిర్ణయంతో ఆవిష్కరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ శిలాఫలకం ఆవిష్కరిస్తే కార్యక్రమం అయిపోయినట్లు కాదు, ఇక ముందు జరిగే లూలూకు సంబంధించి ప్రారంభానికి ఒక్క గునపాం కూడా దిగనివ్వకుండా ప్రజల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. సీపీఐ నాయకులు జేవీ సత్యన్నారయణ (నాని) మాట్లాడుతూ ప్రజా అవసరాలకు వినియోగించాలని పోరాటం చేస్తా వుంటే ప్రజలకు సమాధానం చెప్పలేని ముఖ్యమంత్రి చంద్రబాబు దొడ్డిదారిని శిలాఫలకం ప్రారంభించడం వ్యతిరేకిస్తున్నామన్నారు. కల్లుకప్పి వేరే వేదికపై ఈ విధంగా ఆవిష్కరించడం ముఖ్యమంత్రి వైఖరి తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఏదైతే విశాఖ తీరప్రాంతంలో భూదోపిడికి పాల్పడుతుందో దానిని విరమించుకోవాలన్నారు. ప్రైవేట్ వ్యక్తులు వద్ద కూడా సేకరించి దోపీడీదారులుకు కట్టబెట్టే యోచనను అడ్డుకుంటామంటే దొడ్డిదారిన ప్రారంభిస్తున్నారని, ఆ భూములో ఏ నిర్మాణ కార్యక్రమం చేపట్టిన ఐక్యంగా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సి.పి.ఐ పార్టీ సత్యనారాయణ, పైడిరాజు, సీపీఎం పార్టీ ఆర్కేఎస్వీ కుమార్, కృష్ణారావు, లోక్‌సత్తా పార్టీ మూర్తి, వేణు గోపాల్, ఏఐటీయూసీ నేత వామనమూర్తి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, కోలాగురువులు, పసుపులేటి ఉషాకిరణ్, సనపల చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, రాష్ట్ర అదనపు కార్యదర్శి పక్కి దివాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి, కోస్తా ఆంధ్ర మైనారిటీ అధ్యక్షులు ఫారుక్, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ, పాత్రుడు, శ్రీనివాస్, శివ, ఆనంద, కాళిదాస్ రెడ్డి, పార్టీ నాయుకులు జాన్ వెస్లీ, మూర్తియాదవ్, మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

ఒప్పందాల బాటలో...

(మొదటిపేజీ తరువాయి)

చేయకుండా ప్రతి గ్రామంలో వేయించిన ఘనత ఏపీ ప్రభుత్వా నిదేనని వివరించారు. భూగర్భ జలా లు, వర్షపాతం నీటివివరాలు, రోడ్లు, డిజిటల్ ఎడ్యుకేషన్, డ్రోన్‌ఆధారిత సేవలు తదితర సదుపాయాలన్నీ దేశంలో ఏఒక్క రాష్ట్రంలో లేని విదంగా ఏపీలో చేపడుతున్నామ న్నారు. మూడు సెక్షన్లు, 18 ఇంది కేషన్ల ద్వారా జీఓపి అమలు చేశామన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏసమస్య వచ్చినా తక్షణమే 1100కి దయల్ చేస్తే వెంటనే సమస్య రిజిస్టర్ అవ్వడం, ఫిర్యాదుదారునికి సంక్షిప్తసమాదానం చరవాణీ ద్వారా రావడం, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి సాంకేతికత ఎంతగానో ఉపయోగపడు తోందన్నారు. అలెక్సాకంపెనీ చే రూపొందించబడిన ఐటీజీ డాష్ బోర్డును సదస్సులో ప్రారంభించారు. ఈ విదానం ద్వారా మాటల ద్వారానే సమస్యలు తెలపవచ్చాన్నారు. సమగ్ర సమాచారం డాష్‌బోర్డులో పొందుపరచబడింద న్నారు. మొదటి సెషన్ అయిన వెంటనే విజ్ఞాన్, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థుల డిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాదానమిచ్చారు. అలెక్స్, గూగుల్ సంస్థల వలే ఏపీ ప్రభుత్వం వద్ద కూడా తక్షణ సమాదానముం టుందన్నారు. రియల్‌టైంగవర్నెన్స్, సాంకేతికపరిజ్ఞానం, వాయస్ కమాండింగ్ విదానాన్ని సదస్సులో ప్రత్యక్షంగా చూపించడం విశేషాన్ని సంతరించుకుంది. నెదర్లాండ్, ఐర్లాండ్, యూకె, యూఎస్ఏ, ఫిన్‌లాండ్ యూఏఈ, మయాన్మార్, స్పెయిన్ వంటి ప్రభుత్వ ప్రతినిధులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఐటీ, ఎడ్యుకేషన్, పర్యాటక రంగాల్లో విస్తృతంగా ఒప్పందాలు జరిగాయి.

ఉపరాష్ట్రపతి తిరుగుపయనం: పెట్టుబడులభాగస్వామ్యసదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆదివారం తిరుగు ప్రయాణమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జిల్లాకలెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితర ప్రభుత్వ శాఖాధికారులు ఉపరాష్ట్రపతిని గౌరవ పూర్వకంగా ఎయిర్‌పోర్టువరకు వెళ్ళి సాదర వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి సురేష్ ప్రభు, అశోకగజపతిరాజు, ఎంపీ కంభం పాటి హరిబాబు, రాష్ట్ర మంత్రులు నారాలోకేష్, కామినేని శ్రీనివాస్, సిద్ధా రాఘవరావు, కింజా రపు అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావు, అమర్‌నాథ్ రెడ్డి, కళా వెంక ట్రావు, యనమల రామకృష్ణుడు, ఎంఎల్‌సీ ఎంవీవీఎస్‌మూర్తి, ప్రభుత్వ సలహా దారు పరకాల ప్రభాకర్, ఏపీ రియల్‌టైం గవర్నెన్స్ సిఈఓ అహ్మద్‌బాబు, ఏపీ పరిశ్రమలశాఖ అధికారి విజయానంద్, స్థానిక ఎంఎల్ఏలు పాల్గొన్నారు.

రూ.2 కోట్ల చెక్కు...

బల్క్‌డగ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 30పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంస్థ ప్రతిని ధులు జాస్తి.వెంకటేశ్వరరావు, మహీదర్.రాజు, లారస్.నర్సింగరావులు రూ.2 కోట్ల చెక్కును సీఎం చంద్రబాబునాయుడుకి అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేరుస్తాం: ఎంపీ హరిబాబు

ఏపీ పునర్విభజన చట్టంలో ఏమేం ఉన్నాయో అవన్నీ నెరవేరుస్తామని విశాఖ ఎంపీ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు స్పష్టంచేశారు. ఇందుకు తుది గడువు ఏమీ ఉండదని చెప్పారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇలాంటి సదస్సులో వంద శాతం పెట్టుబడులకు 15శాతం పెట్టుబడులు మాత్రమే రూపుదాల్చుకుంటాయని అభిప్రాయపడ్డారు. అంతమాత్రం చేత సదస్సు విఫలమైందని అనడం సమంజసం కాదన్నారు. మరో ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో న్యాయం జరిగిందనే అభిప్రాయం వచ్చాక జరుగుతున్న సదస్సు ఇది అని అన్నారు. సూర్యుడికి చంద్రుని శక్తిని తెలిపే సదస్సు ఇది అని ఆయన అభివర్ణించారు.

అనంతలోకాలకు అతిలోకసుందరి

(మొదటిపేజీ తరువాయి)

కోరుకుందాం.. ఆ అందం మళ్లీ పుట్టాలని భగవంతున్ని ప్రార్థిద్దాం.

కోట్లాది గుండెలు కొల్లగొట్టి..

సీనియర్ నటి శ్రీదేవి(54) హఠాన్మరణంతో యావత్ భారత సినీ పరిశ్రమ, ప్రేక్షక లోకం దిగ్భ్రాంతికి గురైంది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్‌లో సంతాపం తెలియజేశారు. సినీ ప్రముఖులు, క్రీడాకారులు, జాతీయ స్థాయి నేతలతోపాటు మరోవైపు తెలుగు రాష్ట్రాల ప్రముఖులు కూడా ఆమె మృతికి సంతాపం తెలియజేశారు. బహుబాషా నటిగా, తెలుగువారికి అత్యంతం ఇష్టమైన కథానాయికగా, దేశం గర్వించదగ్గ నటిగా ఎదిగారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిన్నతనం నుంచే నటిస్తూ కోట్లాది మంది అభిమానులను ఆమె సంపాదించుకున్నారని..తక్కువ వయసులోనే ఆమె మరణించడం బాదాకరమని తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇంకా పలువురు నేతలు ఆమె మృతి సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు.

తొలి మహిళా సూపర్ స్టార్‌గా శ్రీదేవి సంచలనం.. ఆమె కెరీర్‌లో కొన్ని ముఖ్య ఘటనలు

తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలో రారాణిగా వెలుగొందిన శ్రీదేవి హిందీలో 1983లో చేసిన రెండో చిత్రం 'హిమ్మత్‌వాలా'తో బాలీవుడ్‌లోనూ సత్తా చాటింది. ఆ తర్వాత 'లమ్హే' సినిమాతో ఆమె ప్రభ వెలిగిపోయింది. అనతికాలంలో లేడీ సూపర్‌స్టార్‌గా ఎదిగి బాలీవుడ్‌లో ఆ ఘనత సాధించిన తొలి నటిగా రికార్డు సృష్టించింది. దశాబ్దాల ప్రస్థానంలో తిరుగులేని నటిగా అవతరించింది. 1975 నాటి సూపర్ డూపర్ హిట్ సినిమా 'జూలీ'లో బాలనటిగా శ్రీదేవి నటించింది. బాలీవుడ్ సినిమా 'లమ్హే' సెట్స్‌లో ఉండగానే ఆమె తండ్రి అయ్యప్పన్ మరణించారు. 'జుదాయి' సినిమా చేస్తున్నప్పుడు తల్లి రాజేశ్వరి కన్నుమూశారు. తల్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు కుమారుడు నిరాకరించడంతో శ్రీదేవి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. హాలీవుడ్ అగ్రదర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ ఇచ్చిన ఆఫర్‌ను కూడా ఒకానొక దశలో శ్రీదేవి తిరస్కరించింది. 'చాందిని' సినిమాలో శ్రీదేవి తొలిసారి తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకుంది. అప్పట్లో జితేంద్ర-శ్రీదేవి జంట వెండితెరపై మోస్ట్ పాప్యులర్ కపుల్. ఇద్దరు కలిసి 16 సినిమాల్లో నటించారు. సీఎన్ఎన్-ఐబీఎన్ 2013లో నిర్వహించిన జాతీయ స్థాయి సర్వేలో శ్రీదేవి ఈ శతాబ్దంలోనే గొప్ప నటిగా ఎంపికైంది.

సెకండ్ ఇన్నింగ్స్.. పెళ్లి తర్వాత సినిమా కెరీర్‌కు గుడ్‌బై చెప్పేశారు శ్రీదేవి. అయితే 2004-05 మధ్యకాలంలో మాలినీ అయ్యర్‌గా బుల్లితెర మీద కొద్దికాలం ప్రత్యక్షమయ్యారు. అయితే, నిర్మాతగా 'పోకిరి' చిత్రాన్ని హిందీలో సల్మాన్‌తో 'వాంటెడ్'గా నిర్మించారు. 2012లో వచ్చిన 'ఇంగ్లీష్-వింగ్లీష్' చిత్రం ద్వారా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఇక ఇటీవలే 'మామ్' చిత్రంతో మరోసారి అలరించారు. ప్రస్తుతం ఆమె పెద్ద కుమార్తె జాన్వీని వెండితెరకు పరిచయం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. మరాఠాలో ఘన విజయం సాధించిన 'సైరాట్' సినిమాను హిందీలో 'దడాక్' పేరుతో రిమేక్ చేస్తున్నారు. కరణ్ జోహార్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

ఆఖరి ట్వీట్ ఇదే..:

తోటి నటీనటులను, ఇతర సినిమాలను ప్రోత్సహించడంలో శ్రీదేవి ఎప్పుడూ ముందుంటారు. తమిళంలో నటి ధన్సిక ప్రధాన పాత్రలో 'కాతడి' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ చాలా అద్భుతంగా ఉందంటూ శ్రీదేవి ట్వీట్ చేశారు. చిత్ర బృందానికి విషెస్ తెలిపారు. ఈ ట్వీట్ పెడుతున్నప్పుడు శ్రీదేవి దుబాయ్‌లో ఉన్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఓ మంచి సినిమాను అభినందించాలి అన్న ఆలోచనను బట్టే అర్థమవుతోంది శ్రీదేవిది ఎంత గొప్ప మనసో. దురదృష్టవశాత్తు అతిలోక సుందరి చేసిన ఆఖరి ట్వీట్ కూడా ఇదే.

అప్పుడు మొదటి భార్య.. ఇప్పుడు శ్రీదేవి.. శ్రీదేవి కన్నా ముందు బోనీ కపూర్‌కు మోనా శౌరీతో వివాహం జరిగింది. ఆ తరువాత కొన్ని కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. అనంతరం బోనికపూర్ శ్రీదేవిని పెళ్లి చేసుకోవడం జరిగిపోయాయి. భర్త లేరనే బాధతో మోనా అనారోగ్యంతో చనిపోయారు. అప్పటికే ఆమె కుమారుడు అర్జున్ కపూర్ 'ఇషక్ జాదే' చిత్రంలో నటిస్తున్నారు. అర్జున్ నటించిన మొదటి సినిమా ఇది. అయితే.. ఈ చిత్రం 2012 మేలో విడుదల కావాల్సి ఉండగా, అర్జున్ తల్లి మార్చిలో మరణించారు. దాంతో ఆమె తన కుమారుడు నటించిన మొదటి సినిమా చూడలేకపోయారు. ఇప్పుడు శ్రీదేవి విషయంలోనూ ఇదే జరిగింది. శ్రీదేవి మొదటి కుమార్తె జాన్వి కపూర్ ప్రస్తుతం 'ధడక్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో విడుదల కావాల్సి ఉంది. శ్రీదేవి సలహాతోనే జాన్వి ఈ సినిమాకు ఒప్పుకొన్నారు. జాన్వి.. అచ్చం తన తల్లిలాగే ఉన్నారంటూ అభిమానులు మురిసిపోయారు. తొలి సినిమాతో జాన్వికి మంచి గుర్తింపు వస్తుందని ఎన్నోసార్లు చెప్పిన శ్రీదేవి తన కూతురిని తెరపై చూసుకోకుండానే వెళ్లిపోవడం బాధాకరం.

మార్చి 6 నుంచి క్రీడా పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రాయూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్ విభాగం అంతర్గత క్రీడాపోటీలు మార్చి 6 నుంచి 14వ తేదీ వరకు పురుషులు, మహిళలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలునిర్వహించనున్నట్లు ఏయూ స్పోర్ట్స్ డైరెక్టర్ ఆచార్య ఎస్.విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడా జట్లు మార్చి 3 సాయంత్రం నాటికి తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

సెంటనరీ అకాడమీ బ్లాక్ ప్రారంభానికి శ్రీకారం

రూ. 40కోట్ల వ్యయంతో భవననిర్మాణం
శంకుస్థాపన చేసిన మంత్రులు కామినేని, గంటా


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కామినేని

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: కింగ్ జార్జి ఆసుపత్రి వంద సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా ఆంధ్రామెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న సెంటనరీ అకాడమి బ్లాక్ నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, గంటా శ్రీనివాస్‌రావులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ సమావేశమందిరంలో జరిగిన పవర్ పాయింట్ ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి కామినేని మాట్లాడుతూ ఉస్మానియా కన్నా ముందునుండి కేజీహెచ్ స్థాపించబడిందని, మరో ఐదేళ్ళలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ అత్యాధునిక భవానానికి సెంటరీ అకాడమీ అని నామకరణం జరిగిందన్నారు. మరో ఐదేళ్ళలో ఈ నిర్మాణం పూర్తి చేసుకుని అత్యాధునిక హంగులతో తయారుకావడం ఆనందాయకమన్నారు. 40 కోట్ల వ్యయంతో తయారువుతున్న ఈ భవనానికి ప్రభుత్వం 25 కోట్లు కేటాయించగా పూర్వ విద్యార్థులు 15 కోట్లు అందజేయడం గర్వకారణమన్నారు. చదువుకున్న విద్యాలయానికి ఎంతోకొంత చేయాలని ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలా ఇవ్వడం చాలా సంతృప్తిని ఇస్తుందని దానికి వెలకట్టలేమని కొనియాడారు. మంత్రి గంటా మాట్లాడుతూ 3 లక్షల చదరుపు అడుగుల విశాల స్థలంలో ప్రారంభకానున్నదన్నారు. దేశంలో విద్య, వైద్యం విస్తరిస్తుందని, దానిలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంకు పెద్దపీఠ వేసిందన్నారు. మెడికల్‌లో రోల్‌మోడల్‌గా ముందుకు వెళ్ళడం జరుగుతందన్నారు. అన్ని రకాల పరీక్షలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా మన దగ్గరే అన్ని పరీక్షలు తక్కువ ఖర్చుతోచ కొన్ని చోట్ల ఉచితంగా సేవలు విస్తృతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కెజీహెచ్ విభాగాధిపతి డాక్టర్. అర్జున, ఎన్‌టీఆర్ విశ్వవిద్యాలయం మాజీ వీసీ రఘురాజు, డీఎంఈ సుబ్బారావు, డాక్టర్ ఆదినారాయణ, విమ్స్ డైరెక్టర్ వర ప్రసాద్, ఏఎంసీ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రమౌళీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యూనివర్శిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి

- బోయ, మత్స్యకారులను ఎస్టీలో చేర్చితే ఉద్యమిస్తాం
- గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు హెచ్చరిక


సదస్సులో పాల్గొన్న గిరిజన నేతలు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని సత్వరమే నిర్మించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఓలేసి రామలింగం, కార్యదర్శి ఎ. సింహాచలం నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంవీపీ గిరిజన భవనంలో ఆదివారం రాష్ట్ర గిరిజన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు చిన్నచూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాజకీయ స్వలాభాలు కోసం కులచిచ్చు పెట్టి ఇరువర్గాలను రెచ్చగొట్టడం సరికాదన్నారు.బీసీల్లో వున్న బోయ, వాల్మీకీలను ఎస్టీలో చేర్చడం దుర్మార్గమన్నారు. మత్స్యకారులను ఇప్పుడు ఎస్టీలో చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏ కులానికి వ్యతిరేకం కాదని, వారికి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలిగాని, స్వతంత్రం వచ్చి 70 ఎళ్ళు గడుస్తున్న ఇంకా గిరజనలు అన్నిరంగాల్లో వెనకబడి వున్నారన్నారు. గిరజన అభివృద్దికి ఎన్నికల వాగ్ధనాలు ఏ ఒక్కటి అమలు చేయని ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి తూట్లు పొడిచే నిర్ణయాలు తీసుకుంటే గిరజనుల అగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. గిరజన విద్యార్థులకు నిరుద్యోగ భృతి, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలు విడనాడక పోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిమ్మల సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిముదు రామారావు, హెచ్‌పిసీఎల్ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పి. తిరుపతిరావు, గిరజన సంఘం కోరాబు సత్యన్నారయణ , అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత, నాయకులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాడుతాం

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హెచ్చరిక

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రిలేనిరహార దీక్ష ఆరోవరోజు కొనసాగింది. ఈ మేరకు కార్మిక నేతలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులందరికీ క్రమబద్ధీ కరించం లేదా విలీనం చేయాలన్నారు. ఉద్యోగ కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వంపై వుందని వెల్లడించారు. ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులుకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. జగన్, సుబ్బారావు, అప్పలరాజు, నూకరాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ, జిల్లా కార్యదర్శి ఎం మన్మథరావు, బి. వెంకట్రావ్, రమణ మూర్తి, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పరుశురాం, కేదారిశ్వరీ, శారధ, అచ్చెంనాయుడు, జగదీష్, చంద్రశేఖర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 2 నుంచి సినిమాలు బంద్

(మొదటిపేజీ తరువాయి)

దబ్బులు కట్టి బాక్సులు తమ ఏరియాలకు తెచ్చుకునేవారు. అందుకే అప్పట్లో చిరంజీవి, బాలకృష్ణ వంటి మాస్ హీరోల సినిమా థియేటర్ వద్ద బాక్సు తీసుకురాగానే సందడి చేసేవారు. దశాబ్దకాలంగా ఆ విధానానికి యూఎస్ఓ, క్యూబ్ విధానం ద్వారా స్వస్తి పలికారు. రీలుకు రూ.50వేలు ఖర్చువుతుందని ఆ వ్యయం సగం వరకు తగ్గించే యూఎస్ఓ, క్యూబ్ విధానానికి తెలుగు సినిమా నిర్మాతలు అలవాటుపడ్డారు. ఒకొక్క థియేటర్‌కు ఆ డిజిటల్ ప్రొవైడర్ సంస్థలకు రూ.27వేలు చెల్లిస్తున్నారు. ఇందుకుగానూ సదరు సంస్థలతో అగ్రిమెంట్‌లు కూడా చేయించుకున్నారు. అయితే సినిమా ప్రదర్శన నుంచి యాడ్స్ కూడా మొత్తం వారి అధీనంలోనే ఉంటుంది. నిర్మాతలు చెప్పే ప్రకటనలకు సంబంధించిని యాడ్ చేయాలంటే పెద్ద తతంగమే అవుతుంది. సినిమా ప్రదర్శనకు సంబంధించిన ఆధిపత్యం మొత్తం ప్రొవైడర్ల గుప్పిట్లోకి ఉండడం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు మింగుడుపడడం లేదు. సోని వంటి ఇతర సంస్థలు తక్కువ ధరకు సేవలు అందిస్తామని నిర్మాతలకు ప్రొపోజల్స్ పెదుతున్నాయి. ఇప్పటికే అగ్రిమెంట్ కుదుర్చుకోవడం వల్ల ఎవరికివారు ఒప్పందాన్ని రద్దు చేసుకోవడం వీలుకాదు. దీంతో తెలుగు రాష్ట్రాల నిర్మాతలు మూకుమ్మడిగా యూఎస్ఓ, క్యూబ్ సంస్థలపై నిరసన వ్యక్తం చేయదలచారు. ఆయా థియేటర్లలో ప్రదర్శనలు నిలిపివేయడానికి మార్చి 2 నుంచి రంగం సిద్ధం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మూడొంతుల థియేటర్లలో యూఎస్ఓ, క్యూబ్ సంస్థలు సేవలందిస్తున్నాయి. ఈ లెక్కన రమారమి అన్ని థియేటర్లలో మార్చి 2 నుంచి ప్రదర్శనలు నిలిపివేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అంబికా కృష్ణ ఇందుకు నదుం బిగించారు. తమ డిమాండ్ నెరవేరేవరకు మార్చి 2 నుంచి సినిమా ప్రదర్శనలు నిలిపివేయనున్నట్లు అంబికా కృష్ణ ప్రకటించారు. డిజిటల్ ప్రొవైడర్లతో తమకు అన్యాయం జరుగుతోందని, కుదుర్చుకున్న ఒప్పందం రద్దయ్యేవరకు తెలుగు రాష్ట్రాల్లో నిర్మాతలు ఉద్యమిస్తున్నామని ఆయన ప్రకటించారు. త్వరలో ఎన్నికల జరగనున్న నేపథ్యంలో సినిమా థియేటర్లలో పార్టీకి సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని నాయకులు భావిస్తున్నారు. తమ మాట వినని ప్రొవైడర్ల మెడలు వంచేందుకు ఈ విధంగా ప్రదర్శనలు నిలిపివేసేందుకు ప్రణాళికలు రూపొందించారని పలువురు ఆరోపిస్తున్నారు. చిన్న నిర్మాతలకు థియేటర్లు దొరకడంలేదని గగ్గోలు పెట్టినా పట్టించుకోని ఎఫ్‌డీసీ ఇప్పుడు ఈ రకంగా ముందుకు రావడం, నాయకత్వం వహించడం వెనుక స్వప్రయోజనం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

బీజేపీ, టీడీపీ మధ్య ప్రత్యక్ష పోరు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీల మధ్య ప్రత్యక్ష పోరు జరుగుతోంది. ఇప్పటికే జాతీయ, రాష్ట్రస్థాయిలో ఈ రెండు పార్టీల మధ్య సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రాష్ట్రంలో బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు 2014 నుంచి కొనసాగుతోంది. జాతీయస్థాయిలో ఎన్‌డిఎ (జాతీయ ప్రజాస్వామ్య కూటమి)లో టిడిపి ప్రధాన భాగస్వామ్యంగా కొనసాగుతోంది. ఇదే ధోరణి రాష్ట్రస్థాయిలో కూడా కొనసాగింది. ఈ కారణంగానే కేంద్ర ప్రభుత్వంలో టిడిపి నాయకులకు మంత్రిపదవులు దక్కాయి. అలాగే రాష్ట్రంలో బిజెపి నాయకులకు మంత్రిపదవులు వచ్చాయి. ఇరుపక్షాలు కూడా రాజకీయంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణినే అవలంబిస్తూ వచ్చాయి.

డామిట్! కథ అడ్డం తిరిగింది :

రాజకీయంగా బీజేపీ, తెలుగుదేశం పార్టీ మధ్య ప్రచ్ఛన్న పోరు ఎక్కువైంది. ఇటీవల కాలంలో ఈపోరు బహిరంగంగానే సాగుతోంది. కేంద్ర బడ్జెట్ తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నిన్నమొన్నటివరకు ఏ పొరపొచ్చాలు ఉన్నప్పటికీ నాలుగుగోడలకే పరిమితమయ్యేవి. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపడంతో పాటు విభజన హామీలపై తేలికభావాన్ని కేంద్రం వ్యక్తం చేయడంతో టిడిపి పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందంగా తయారైంది. ఒకవైపు రాష్ట్ర ప్రజలు మరోవైపు విపక్షాలు టిడిపి వైపు అవకాశం కోసం చూస్తున్నాయి. ఆ సమయం రానేవచ్చింది. ప్రజలకు జవాబుదారీ తనం పేరుతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బిజెపితో అటో ఇటో తేల్చుకునేందుకే సిద్ధమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజీ పడేదిలేదని తేల్చిచెప్పారు. తమ పార్టీ ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు. పార్లమెంట్‌లో బహిరంగ పోరుకు నడుంబిగించారు. మరోవైపు బిజెపికి సైతం ఎదురుదాడికి దిగింది. కేంద్రం సూచనలతో రాష్ట్ర బిజెపి నాయకులు కూడా టిడిపిపై విమర్శనాస్త్రాలను సంధించడం ప్రారంభించారు. ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. నిన్నమొన్నటి వరకు మిత్రపక్షాలుగా కొనసాగిన బిజెపి, టిడిపిల మధ్య అగ్గిరాజుకుంది. దానికి కేంద్ర బడ్జెట్ అజ్యం పోసింది.

జిల్లాకీ సవాల్..

జిల్లాపై దీని ప్రభావం పడింది. జిల్లాలోనే బిజెపి, టిడిపి శ్రేణుల మధ్య ప్రస్తుతం ప్రత్యక్ష పోరు ప్రారంభమైంది. ఈ విషయంలో ఇరుపక్షాల నాయకులు ఏమాత్రం రాజీపడడం లేదు. బిజెపి నాయకులు బహిరంగంగానే టిడిపి శ్రేణులపై విమర్శలకు దిగుతున్నారు. అలాగే టిడిపి నాయకులు కూడా బిజెపి శ్రేణులపై పోటాపోటీగా విమర్శలు సంధిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్రానివేనని, వాటికి నిధు లు కేంద్రం ఇచ్చిందేనని బిజెపి నాయకులు అడిగినవారికీ, అడగనివారికీ చెప్పు కొస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అర్ధికంగా బతికిబట్ట కట కలిగిందంటే అది కేంద్రం పుణ్యమేనని ఢంకా బజాయించి మరీ చెబుతున్నారు. అంతేకాదు రాష్ట్రానికి బిజెపి ఎంతో చేసిందని, అదంతా మరచిపోయి టిడిపి నాయకులు కావాలనే బిజెపిపై బురదజల్లుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలే చేస్తున్నారు. దరిమిలా టిడిపి నాయకులు కూడా అదే తీరులో బిజెపిపై విరుచుకుపడుతున్నారు. ఒకప్పుడు ఏ కార్యక్రమం జరిగిన రెండు జెండాలు కనిపించేవి. నేతలు కలిసి చర్చించుకునేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితి తారుమారైంది. ఇరుపక్షాలు ఎవరికివారు వ్యతిరేక ప్రచారాన్ని చేసుకుంటున్నాయి. ఎవరికివారు తప్పు తమది కాదన్న రీతిలో ప్రజలకు నచ్చ జెప్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారన్న వాస్తవాన్ని అటు బిజెపి, ఇటు తెలుగుదేశం పార్టీ గ్రహించాల్సి ఉంది. ఇరుపక్షాల వాదనలో ఎవరివైపు ప్రజలు మొగ్గుచూపుతారన్నది రానున్న ఎన్నికల్లో తేలనుంది. అంతవరకు వేచిచూడాల్సిందే.

ఆత్మస్థైర్యంతో వైకల్యాన్ని జయించొచ్చు


పోస్టర్ విడుదల చేస్తున్న నటి అభినయ

ఆరిలోవ, న్యూస్‌లీడర్ : కాక్లియర్ ఇంప్లాంటేషన్ దినాన్ని పురస్కరించుకుని సినీ నటి అభినయ ఆరిలోవ పినాకిల్ ఆసుపత్రిలో ఆదివారం జాయిన్ వాక్ ఏ థాన్ కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో వైఖల్యాన్ని జయించవచ్చునని అన్నారు. వైద్యపరిశోధన రంగంలో వినికిడి సమస్యను దూరంచేయడానికి కనుక్కొన్న కాక్లియర్ ఇంప్లాంటేషన్ ఎన్నో విధాల్లో వెలుగు నింపుతుందని పేర్కొన్నారు. ఆస్పత్రి ఇ.ఎన్.టి డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ వైద్యసేవ ద్వారా వినికిడి సమస్య ఉన్నవారు ఉచితంగా వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెదవాల్తేర్ శాంతి ఆశ్రమం అనాదులతో సినీనటి అభినయ కొంతసమయం గడిపారు. ఆస్పత్రి పరిపాలన విభాగం ప్రతినిది ఇందిర, తదితర వైద్య బృందం పాల్గొన్నారు.

గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ జిల్లా బీసీ గురుకులాల్లో 2018-19 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంజేపీఏపీ బీసీ డబ్ల్యు గురుకుల జిల్లా కన్వీనర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బి.బి.రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సింహాచలం (బాలురు),తాణాం(బాలికలు), అన్నవరం (మత్స్యకార బాలికలు) పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు గాను మార్చి 20 తేదీలోగా ఏపీజీపీసీఈటీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో ఆధార్ నెంబర్‌తో నింపి ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. ఇతర వివరాల కోసం సింహాచలం, టాణాం, అన్నవరం గురుకుల విద్యాలయాల్లో సంప్రదించవచ్చన్నారు. ఏప్రిల్ 8వ తేదీ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఫీడర్ అంబులెన్స్ ప్రారంభం



విశాఖసిటీ, న్యూస్‌లీడర్ : 2వ రోజు సీఐఐ సదస్సు ప్రాంగణంలో ఏపీ గవర్నమెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆధ్వర్యంలో ద్విచక్ర అంబులెన్స్‌ను ప్రదర్శనకు వుంచారు. ఈ అంబులెన్స్ ద్వారా గిరిజన పర్వత ప్రాంతాల్లో వున్న అత్యవసర పేషెంట్ల సేవల కొరకు వినియోగిస్తామని అధికారులు తెలిపారు. సమీప అంబులెన్స్ ప్రయాణించే ప్రాంతం వరకూ ఈ ఫీడర్ అంబులెన్స్ ద్వారా పెషెంట్‌ని గమ్యస్తానానికి చేరుస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 122 ఫీడర్ అంబులెన్స్‌లు అత్యసవర సేవలకు సిద్ధంచేయగా 42 వెహికల్స్‌ను విశాఖ జిల్లాకు కేటాయించారు. పూర్తి స్థాయి సాంకేతిక పరీక్షలు అనంతరం వాహనాలను వినియోగంలోకి తీసుకువస్తారు.

శాస్త్రీయ పద్ధతిలో గ్రోయిన్లను నిర్మించాలి

(మొదటిపేజీ తరువాయి)


సాగు చేస్తున్నారన్నారు. ఈ గోయిన్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వ్యవసాయం చేసుకునే రైతులకు నీరందక ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రోయిన్లు శాస్త్రీయ పద్ధతిలో పునర్నిర్మాణం చేయాలని, నదికి అడ్డంగా కొత్త గ్రోయిన్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రోయిన ఇరువైపుల ఇరువైపుల రెండు కాలువలు నిర్మించి ఆయకట్టు రైతులకు నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ నదిపై గ్రోయిన్లు శిథిలం కావడంతో వరద నీరు గ్రామాలలోకి వచ్చే ప్రమాదం ఉందన్నారు. అనకాపల్లి శారదానది బ్యారేజీ నుంచి వెదురుపర్తి బ్యారేజీ వరకు శారదానది రెండు వైపులా నీరు వెళ్లుటకు కాలువలు నిర్మించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వ్యవసాయానికి ఖర్చు పెడుతుందని చెబుతున్నారు కాని ఇక్కడ ఎక్కడా రైతుల ఆయకట్టుకు సంబంధించి నిర్మాణాలు జరగలేదన్నారు. ఇక్కడ గ్రోయిన్లు పోవడానికి కారణం ఇసుక తవ్వకాలు పెరగడమేనన్నారు. వీటిని వెంటనే నివారించి గ్రోయిన్ల సంరక్షించాలన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయితే ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు ఎక్కువగా నీరుపాదలశాఖ అధికారులు గ్రోయిన్లకు ఖర్చుపెడితే నిర్మాణం జరిగి ఆయకట్టు రైతులకు నిర్మాణం జరుగుతుందన్నారు. కాని నిధులు ఖర్చుపెట్టకపోవడం దురదృష్టకరమన్నారు. తేగాడ, గంటవానిపాలెం 12వందల ఎకరాల సాగులో ఉన్న రైతులకు శారదానదిపై నడిచే వెళ్లే విధంగా వే బ్రిడ్జీ నిర్మించాలని రైతులు వీరభద్రరావుకు తెలిపారు. అక్కడ ఉన్న క్రైట్స్ బయో కెమికల్ వేస్ట్ వాటర్‌ను శారదానదిలో వదలడంతో శారదానది నీరు కాలుషితమవుతుందని, ఇక్కడ మంచినీరు లేక పొలాల్లో బోర్ల ద్వారా గ్రామాలకు నీరు సరఫరా అవుతుందని, కాలుషితమైన శారదానదిలో నీరు పశువులు తాగడం వలన రోగాలబారిన పడుతున్నాయని, పెద్ద మొత్తంలో కొనుగోలు చేసిన పశువులను ఐదువేలకు, ఆరువేలకు అమ్ముకోవలసి వస్తుందని మాజీ వీరభద్రరావుకు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన నర్సాపురం డ్యాం జలయజ్ఞం పేరుతో ఇక్కడ సీఎంచే ప్రారంభింపజేశారన్నారు. అది జలయజ్ఞం కాదని, ధన యజ్ఞం అని అన్నారు. జలయజ్ఞం అంటే ఇక్కడ గ్రోయిన్లను మరమ్మతులు చేసి శారదానదిలో నీరు వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేసే అది జలయజ్ఞం అవుతుందన్నారు. బీజేపీ నాయకుడు గంగుపాం నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, విశాఖపట్నం ఎంపీ హరిబాబు దృష్టికి తీసుకెళ్లి గ్రోయిన్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరిగ రమణ, గొర్లి అప్పారావు, నీలాపు రాము, భీశెట్టి కృష్ణ అప్పారావు, దొడ్డి బుద్ధుడు, కొయిలాడ నాగు తదితర నాయకులు పాల్గొన్నారు.

భాగస్వామ్య సదస్సు దృశ్యాలు

1) సదస్సులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీజీపీ, జేసీపీ
2) సదస్సుకు విచ్చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు
3) అరుకు నుంచి సదస్సుకు వచ్చిన గిరిజనులు
4) సదస్సుకు హాజరైన విద్యార్థులు
5) సదస్సులో స్పాట్ ఎల్‌ఎల్‌ఆర్ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది
6) హైకోర్టు నమూనా వద్ద సెల్ఫీ దిగుతున్న విద్యార్థులు


1


5


6


2


3


4

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

శు.ఏకాదశి సా. 5:30 వరకు
ఆర్ద్ర ఉ. 7:52 వరకు
పునర్వసు (మర్నాడు సూ.ఉ.ముందు) తె.5:50 వరకు
వర్జ్యం సా.6:50 నుండి 8:20 వరకు
దు.ము: మ. 2-46 నుండి 3-40 వరకు
రా.కా: ఉ. 7-46 నుండి 9-23 వరకు

మానవ జీవనంలో అపూర్వ మార్పులు

కృత్రిమ మేధపై అవగాహన గల శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మానవులలో విలువలు పెంపొందించడానికి కృషి సాగించాలె తప్ప విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలను అడ్డుకోవడం సబబు కాదు. కలమైనా, ఖడ్గమైనా మానవులు ఉపయోగించుకునే తీరుపై ఉంటుంది. అణుశక్తిని వైద్యం కోసం వాడుకోవచ్చు, మానవ వినాశనానికి ఉపయోగించవచ్చు. విజ్ఞానశాస్త్రం కొత్త పుంతలు తొక్కినప్పుడల్లా దాని పర్యవసానంపై భయాందోళనలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. కొత్త విజ్ఞాన ఆవిష్కరణలను ఆహ్వానిస్తూనే, వాటిని మానవ పురోభివృద్ధికి ఉపయోగించుకోవడానికి సిద్ధపడాలి. తాజాగా కృత్రిమ మేధపై అంతర్జాతీయ సమ్మేళనం సాగడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ప్రముఖ ఐటీరంగ దిగ్గజాలు రావడంతోపాటు, రోబో సోఫియా ఈ సమావేశాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశంలోనే తొలిసారిగా ప్రపంచ ఐటీ సమ్మేళనాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటుచేయడం వెనుక తెలంగాణ ప్రభుత్వ కృషి ఉన్నది. ఈ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాస్కాంతో కలిసి హైదరాబాద్ నగరంలో కృత్రిమ మేధ, డేటా విజ్ఞాన విశిష్ట కేం ద్రాన్ని ఏర్పాటుచేయ నిశ్చయించడం విశేషం. ఈ ఐటీ సమ్మేళనానికి ప్రేరకులైన రాష్ట్ర ఐటీ మం త్రి కేటీఆర్ చెప్పినట్టు - కృత్రిమ మేధ, డేటా విజ్ఞానం 2025 నాటికి 16 బిలియన్ డాలర్ల పరిశ్రమగా వృద్ధి చెందే నేపథ్యంలో ఇటువంటి విశిష్ట కేంద్రం ప్రాధాన్యం పొందుతున్నది. కొత్త ఆవిష్క రణలకు, పరిశ్రమల పురోభివృద్ధికి, ఉపాధి కల్పనకు ఈ కేంద్రం తోడ్ప డుతుంది. రాబో యేరోజుల్లో డేటా విజ్ఞానం అధ్యయనాలకు, రూపకల్పనకు మహా గనిగా మారుతుంది. ప్రతి రంగమూ ఈ డేటా విజ్ఞానాన్ని ఇముడ్చుకోకతప్పదు. కృత్రిమ మేధ కూడా విజ్ఞానశాస్త్రంలో, పారిశ్రామిక వ్యవస్థలో, మానవ జీవనంలో అపూర్వ మార్పులను ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశాలను ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తూ- భారత సమాజం సాంకేతికను అతి సులభంగా ఒడిసిపట్టుకునే సంస్కృతి గలదని చెప్పడం గమనార్హం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐటీ రంగాన్ని అతివేగంగా వృద్ధి చేయడంతోపాటు గ్రామీణ జనానికి డిజిటల్ విప్లవాన్ని చేరువ చేయడానికి కృషి చేస్తున్నది. ఈ కృషి ఫలితమే ప్రపంచ ఐటీ సమ్మేళనానికి హైదరాబాద్ నగరాన్ని వేదికగా మార్చింది. రాబోయే రోజులలో కృత్రిమ మేధ పునాదిగా ఏర్పడే పరిశ్రమలలో భారీగా ఉపాధి కల్పన జరిగే సూచనలు ఉన్నాయి. కృత్రిమ మేధ విజ్ఞాన శాస్త్ర, పారిశ్రామిక రంగాలలో సంచలనం సృష్టిస్తుందనడంలో సందేహం లేదు. అయితే యంత్ర మానవుల సృష్టిపై చర్చ ఎంత ఆసక్తిదాయకమైనదో, అంత ఆలోచింపదగినది. ఐటీ సమ్మేళనంలో రోబో సోఫియా సృష్టికర్త డేవిడ్ హాన్సన్ వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ చర్చను ముందుకు తీసుకుపోయేవిగా ఉన్నాయి. కృత్రిమ మేధ వల్ల నిజమైన ప్రమాదమేమీ లేదని ఆయన అంటూనే, పరోక్ష హెచ్చరికలను చేశారు. యంత్ర మేధ మానవ మేధను మించి పై చేయి సాధిస్తుందనడానికి ఆధారాలు లేవని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని ఆయన వివరించిన తీరు కూడా గమనార్హమైనది. అరువై ఏండ్ల పరిశోధన తరువాత కూడా రోబోలలో పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడం రాలేదు. జీవులలో ఉండే స్వేచ్ఛా దృక్పథం రోబోలకు ఏర్పడలేదు. విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలు మానవులకు సాధ్యం, కానీ యంత్రాలు వాటికవి చేయలేవు. మానవులు నిర్మించిన మేధపై ఆధారపడి వ్యవహరిస్తాయి అని డేవిడ్ హాన్సన్ వివరించారు. కానీ రోబోల వ్యవహార సరళిపై హాన్సన్ ఇచ్చిన వివరణ మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నది. రోబోలు తమ చర్యల ఫలితం ఎట్లా ఉంటుందనే ది ఆలోచించలేవు. ఇదే భయాలకు తావిస్తున్నది. విజ్ఞానానికి భయపడవలదు. కాకపోతే రాబో యే పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ యంత్రమానవులను నియంత్రించడం ఎట్లా అనేది ఇప్పుడున్న చర్చ. ఉత్తమమైన యంత్రమానవులను సృష్టించాలనే భావన ఉన్నది. అయితే మానవులలోనే స్వార్థం, మోసం, ప్రేమ, విలువల వంటి భిన్నమైన ఉద్వేగాలు ఉన్నాయి. ఇక ఉత్తమమైన విలువలుగల రోబోలను సృష్టించడం ఎట్లా సాధ్యం అని డేవిడ్ హాన్సన్ ప్రశ్నించారు. హాన్సన్ వివరణను బట్టి యంత్ర మానవులు కాదు, మానవులే అసలు సమస్య అనేది స్పష్టమవుతున్నది. ఎలాన్ మస్క్‌తో సహా పలువురు కృత్రిమ మేధ పట్ల జాగ్రత్తలు అవసరమని హెచ్చరిస్తున్నారు. కృత్రిమ మేధపై, రోబోలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొన్నది. దీని ఫలితంగా రోబోలు మానవులపై తిరుగబడే ఇతివృత్తాలతో సినిమాలు కూడా వచ్చినయి. కానీ రోబో సోఫియాను గమనిస్తే, రోబోలు మానవులపై తిరుగబడే రోజులు కనుచూపు మేరలో లేవని చెప్పవచ్చు. చాలా మంది భయపడుతున్నట్టు- తక్షణ ప్రమాదం- రోబోలు మానవులపై తిరుగబడటం కాదు. యంత్రాలు దుష్టమానవుల చేతిలో దుర్వినియోగం కావడం. రోబోను అంతర్జాతీయ సమాజం దుర్వినియోగపరచకుండా నియమాలు, నియంత్రణలు రూపొందించు కోవడం అవసరం. ఈ నియమాలు కృత్రిమ మేధకే కాదు, అన్నిరంగాల విజ్ఞానానికి అవసరం.

ప్రశ్నార్థకంగా భారతీయ బ్యాంకుల భద్రత

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.11,500 కోట్ల మేరకు టోపీ పెట్టి సంపన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ దేశం విడిచి వెళ్లిపోవడం సంచలనం కల్గించింది. అయితే ఇటువంటి ఒకటో, రెండో సంఘటనలు అప్పుడప్పుడు సంచలనం కలిగిస్తున్నా బ్యాంక్‌ల నుండి రుణాలు తీసుకొని, తిరిగి చెల్లించకుండా దర్జాగా తిరుగుతున్న పారిశ్రామికవేత్తలు దేశంలో ఎందరో ఉన్నారు. లక్షల కోట్ల రూపాయల రుణాలను చెల్లించక పోయినా బ్యాంకులు ప్రేక్షక పాత్ర వహించడం మినహా, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఎందుకంటే అటువంటివారు తరచు ప్రధానమంత్రి, ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రులతో సన్నిహితంగా కనిపిస్తూ ఉంటున్నారు. నేడు రాజకీయ నాయకుల వెంట తిరుగుతున్న బడా పారిశ్రామికవేత్తలు అందరూ ఆ విధంగా బ్యాంకులకు భారీ స్థాయిలో టోపీ పెడుతున్న వారే. అయితే బ్యాంకులను మోసం చేస్తున్న వారికి మీరు అండగా ఉన్నారంటే, కాదు మీరే అంటూ బిజెపి, కాంగ్రెస్ పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మినహా అసలు దొంగలను పట్టుకొనే ప్రయత్నం చేయడం లేదు. ఉదాహరణకు విజయ్ మాల్యా మొదటిసారి రాజ్యసభకు కాంగ్రెస్ మద్దతుతో ఎన్నికైనట్లు బిజెపి ఆరోపిస్తుంటే, ఆ సమయంలో బిజెపి సహితం అతనికి మిగులు ఓట్లు వేయడమే కాదు, రెండోసారి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. రెండేళ్ల క్రితం విశాఖపట్నంలో చంద్రబాబునాయుడు నిర్వహించిన భాగస్వామ్య సదస్సుకు వచ్చిన అరుణ్‌జైట్లీ తమ సదస్సుకు పెద్దఎత్తున స్పందన వస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పగానే ఆర్థిక మంత్రి అన్నమాటలు ఈ సందర్భంగా గమనార్హం. పెద్దయెత్తున పరిశ్రమలు పెడతామని చెప్పి, ఒప్పందాలు కుదుర్చుకొని, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుండి భూములు కారు చవక ధరకు తీసుకొంటున్నారు. ఆ భూములను చూపి బ్యాంకుల నుండి భారీ రుణాలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత బ్యాంకులకు తిరిగి డబ్బులు ఇవ్వడం లేదు, పరిశ్రమలు పెట్టడం లేదు, ఎవ్వరికీ ఉపాధి కల్పించడం లేదు" అంటూ వాపోయారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పారిశ్రామిక వేత్తల పేర్లు కూడా అరుణ్‌జైట్లీ ప్రస్తావించినట్లు తెలిసింది. ఇటువంటి 'ఆర్థిక నేరస్థులు' అన్ని రాజకీయ పార్టీల నేతలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొంటున్నారు. ఎవ్వరు అధికారంలో ఉంటే వారితోనే తమ పనులు చేయించుకొంటున్నారు. దానితో మన బ్యాంకుల మనుగడ ప్రశ్నార్థకంగా తయారైనది. నోట్ల రద్దు, డిజిటల్ కార్యకలాపాలతో బ్యాంకుల వద్ద నగదు నిల్వలు గణనీయంగా పెరిగినా ఎవ్వరికీ రుణాలు ఇచ్చే పరిస్థితులలో లేవు. ఈ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయంగా భారతీయ బ్యాంకుల పట్ల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఏర్పడింది. అదే జరిగితే ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా చెప్పుకొంటున్న మన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఏర్పడుతుంది.

తాజా కుంభకోణానికి ఏడేళ్ల క్రితమే పునాది పడినట్లు తెలుస్తోంది. బ్యాంకు ఏటా వార్షిక ఆడిట్‌లు క్రమపద్ధతిలో నిర్వహిస్తున్నప్పటికీ ఈ కుంభకోణానికి ఏడేళ్ల క్రితమే తెరలేచింది. దిగుమతి బిల్లుల పరిష్కారం కోసం అందిన విజ్ఞప్తుల మేరకు చెల్లింపులు చేసిన ఇతర బ్యాంకులకు చెందిన విదేశీ శాఖలు ఇందులోని లోపాలను దీర్ఘకాలం పాటు ఎత్తి చూపలేక పోయాయి. 1.77 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.11వేల పైనా) విలువ చేసే ఈ కుంభకోణంలో మొత్తాలను ముందుగానే వ్యూహాత్మకంగా



విదేశాలకు తరలించినట్లు కూడా బ్యాంకు వర్గాలు ధృవీకరించాయి. కాగా ఇతర బ్యాంకుల్లోనూ ఈ తరహా మోసం జరిగి ఉండొచ్చని సంకేతాలు వస్తున్నాయి. ఇంత జరిగినా ఈ వ్యవహారంపై ఆ బ్యాంకు స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి జైట్లీ స్పందించి ఏమి జరిగిందో చెప్పే సాహసం చేయడం లేదు. రాజకీయ ప్రాపకంతోనే బ్యాంకులను ఇంత పెద్దయెత్తున మోసం చేస్తున్నట్లు స్పష్టం అవుతున్నా, ఆ కోణంలో సిబిఐ, ఇతర దర్యాప్తు సంస్థలు ఎటువంటి గుట్టు రాబట్టే ప్రయత్నం చేయడం లేదు. బ్యాంకులపై ఆర్‌బిఐపై పర్యవేక్షణ తగ్గిపోతూ ఉండడం ఇటువంటి కుంభకోణాలకు ఆస్కారం ఏర్పడుతున్నట్లు కనిపిస్తున్నది. అందుకు ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించు కోలేదు. గత ఏడు నెలలుగా దేశంలోని బ్యాంకులను పర్యవేక్షించడానికి ఆర్‌బిఐలో పూర్తిస్థాయి డిప్యూటీ గవర్నర్ లేరు. గత జూలైలో ఎస్ఎస్ ముద్ర పదవీ విరమణ అనంతరం కేంద్రప్రభుత్వం ఆ పదవిని భర్తీ చేయకుండా అలానే వదిలేసింది. బ్యాంకులకు వందల కోట్ల రూపాయలు చెల్లించకుండా, కోర్టు కేసులతో కాలక్షేపం చేస్తున్న అనేకమంది స్వయంగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులుగా చట్టసభలకు ఎన్నికై, కొందరు మంత్రి పదవులలో కూడా ఉన్నారు. ప్రముఖ రాజకీయ నాయకులు తమ వద్ద గల నల్లధనాన్ని తెలుపుగా మార్చుకోవడం కోసం తమ కుటుంబ సభ్యుల పేర్లతో నడుపుతున్న ట్రస్ట్‌లలో కార్యనిర్వాహక పదవులలో బ్యాంకులకు టోపీ పెడుతున్నవారే ఎక్కువగా ఉంటున్నారు. రాజకీయ పార్టీలకు, ఎన్నికలలో అభ్యర్థులకు పుష్కలంగా నిధులు సమకూర్చుతున్నది కూడా వీరే. అంతే ఆర్థిక నేరస్థులకు మన రాజకీయ వ్యవస్థే ఆశ్రయం కల్పిస్తున్నది. ఈ లొసుగులను అవకాశంగా తీసుకొని బ్యాంకు అధికారులు సహితం విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. బ్యాంకు రుణాలను ఎగవేసే వారిని, ఎగవేసే ప్రయత్నం చేసిన వారిని 'ఆర్థిక నేరస్థులు'గా పరిగణించి, ఆర్థిక వ్యవహారాలకు వారిని దూరంగా ఉంచే ప్రయత్నం చేస్తేగాని మన బ్యాంకింగ్ వ్యవస్థను కాపాడుకోలేదు. తద్వారా మన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పోకుండా జాగ్రత్త పడలేము. ఈ సందర్భంగా చైనా ఈ మధ్య తీసుకున్న కొన్ని చర్యలను ప్రధాని నరేంద్రమోడీ పరిశీలించి కఠిన నిర్ణయాలు చేపట్టాలి. ప్రధాని మోదీ ఇటువంటి తీవ్ర చర్యలకు సాహసించ గలరా? జరిగిన కుంభకోణాలపై ప్రభుత్వంపై నిందలు మోయడంతో కాలం గడపకుండా రాహుల్‌గాంధీ, ఇతర నాయకులు ఇటువంటి తీవ్ర చర్యలను సూచించగలరా? ఇలా చేస్తే దాదాపు 10 లక్షల కోట్ల మేరకు రుణ ఎగవేతదారులు, అక్రమ పన్ను మినహాయింపు లబ్ధిదారుల నుంచి ఎంతో కొంత వసూలు చేయొచ్చు. నగదు లేకుండా ఏటిఎంలను ఖాళీగా ఉంచడం, బ్యాంకులలో కూడా నగదు లేకుండా ఈగలు తోలుకొనే పరిస్థితులు కల్పించడాన్ని 'సమర్థపాలన'గా భావించుకొనే దుస్థితి నుండి బైటపడాలి. ముందుగా బిజెపి ప్రభుత్వాలలో ఉన్న మంత్రులు, పార్టీ పదాధికారులు ఎవ్వరూ బ్యాంకులకు బకాయిలు చెల్లించకుండా, మొండి బకాయిదారులుగా ఉండరాదని రెండు, మూడు నెలల గడువు ఇవ్వండి. ఈలోగా బకాయిలు చెల్లించని పక్షంలో వారి పదవులు ఉండవని స్పష్టం చేయండి. వచ్చే ఎన్నికలలో అటువంటి వారికి పార్టీ టికెట్లే కాకుండా, నామినేటెడ్ పోస్టులు కూడా ప్రభుత్వంలో ఉండబోవని స్పష్టం చేయండి. ఇటువంటి కఠిన చర్యల ద్వారా మాత్రమే ప్రధాని కృంగిపోవడానికి సిద్ధపడుతున్న మన ఆర్థిక వ్యవస్థను కాపాడగలరని గ్రహించాలి.

బుద్ధుడు సందేశాలు



యశోధర

నిర్వాణ శాంతిని తన హృదయంలో నిలుపుకోవచ్చు." కుమారుని మృదు మధుర, గంభీర వాణి వినగానే శుద్ధోదనుని హృదయం సంతోషంతో పులకించింది. కళ్ళవెంట ఆనంద బాష్పాలు కురియగా, చేతులు జోడించి ఇలా అన్నాడు. "అద్భుతం. నాలో ఏదో మార్పు వచ్చింది. నాలోని దుఃఖం అదృశ్యమయ్యింది. బరువైన నా హృదయం ఇప్పుడు తేలిక అయ్యింది. నీ సర్వసంగ పరిత్యాగం యొక్క ఫలం నాకు లభించింది. కరుణార్ద్ర హృదయంతో, రాజభోగాలను నీవు తిరస్కరించడం, ఆధ్యాత్మిక దీక్షతో ఉన్నత లక్ష్యాన్ని సాధించడం ఎంతో సముచితంగా ఉంది. సత్య మార్గాన్ని కనుగొన్నావు గనుక అమరత్వ సిద్ధికి అనువైన ఈ ధర్మాన్ని ప్రపంచానికి బోధించు. లోక మంతా ముక్తి కోసం ఆరాట పడుతున్నది."

ఈ మాటలు చెప్పి శుద్ధోదనుడు తనను తాను సమాధాన పరచుకొన్నాడు. తర్వాత రాజమందిరానికి తిరిగి వెళ్ళిపోయాడు. బుద్ధుడు అక్కడే తోటలో ఉండిపోయాడు.

యశోధర

మరునాటి ఉదయం బుద్ధుడు తన భిక్షా పాత్రను తీసుకొని భిక్ష కోసం బయలుదేరాడు. ఊరంతా ఈ వార్త పాకింది. "యువరాజు సిద్ధార్థుడు నగరంలో భిక్షాటనం చేస్తూ ఇల్లిల్లూ తిరుగుతున్నాడు. రథంలో కూర్చుని పరివారంతో తిరిగిన వీధులలో ఇప్పుడు బిచ్చమెత్తుతున్నాడు. మట్టిచిప్ప చేతబట్టుకొని కాషాయ వస్త్రం ధరించి తిరుగుతున్నాడు", అని ప్రజలు గుసగుసలు పోయారు. ఈ విషయం రాజు చెవుల బడింది. ఆయన వెంటనే బుద్ధుని వద్దకు పోయి, "ఎందుకు నన్నిలా అప్రతిష్ట పాలు చేస్తావు? నీకూ, నీతో ఉన్న భిక్షువుల కందరికీ నేను తేలికగా ఆహారాన్ని సమకూర్చ గలనని నీకు తెలియదా?" అన్నాడు. అప్పుడు బుద్ధుడు, ఇది మా జాతి సంప్రదాయం" అని సర్ది చెప్పాడు. "అదెలా? నీవు రాజవంశంలో జన్మించావు. ఈ వంశంలో ఎవరూ ఎప్పుడూ బిచ్చమెత్తలేదే," అన్నాడు తండ్రి. "మహారాజా! మీరూ, మీ వంశమూ, రాజ కుటుంబాలకు చెందినవారై ఉండవచ్చు. కాని నేను ప్రాచీన బుద్ధుల జాతికి చెందిన వాడిని. వారు బిచ్చమెత్తి బ్రతికిన వారే," అని బుద్ధుడు సమాధానమిచ్చాడు. తండ్రి మాట్లాడలేదు. బుద్ధుడు ఇంకా చెప్పసాగాడు. "ఓ రాజా! ఎవరైనా గుప్త నిధిని కనుగొన్నప్పుడు అందులోని విలువైన రత్నాన్ని రాజుకు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. నేను సత్య ధర్మాలనే నిధిని కనుగొన్నాను. అందులో విలువైనది మీకివ్వాలి అనుకొంటున్నాను. స్వీకరించండి", అంటూ ఆయన ఈ పద్యం చెప్పాడు.

దిన ఫలాలు

సోమవారం -26-2-2018

మేషం: శ్రమకు తగిన ప్రతిఫలం దక్కదు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. కొత్త మిత్రుల పరిచయమవుతారు.

వృషభం: ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలి. కీలక విషయాలలో తొందరపాటు నిర్ణయాలు తగదు. కుటుంబంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తారు.

మిథునం: కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. కీలక సమయంలో మిత్రులు సాయం అందిస్తారు. పోటీపరీక్షలలో నిరుద్యోగులు విజయం సాధిస్తారు. ఆనందంగా గడుపుతారు.

కర్కాటకం: కుటుంబంలో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. నూతన గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ప్రయాణాలలో కొత్త మిత్రులు పరిచయమవుతారు.

సింహం: కొత్త పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగుల ప్రయత్నాలు సఫలమవుతాయి. విందువినోదాలలో పాల్గొంటారు. విలువైన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

కన్య: కొన్ని వ్యవహారాలలో ఏర్పడిన ఆటంకాలను కొంత వరకు అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

తుల: రుణ భారం తొలుగుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు. సంతానానికి విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

వృశ్చికం: చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. విలువైన వస్తువులు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు.

ధనస్సు: రుణ వత్తిడి నుంచి విముక్తి లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణాలు తప్పవు. కొత్త మిత్రుల పరిచయం ఉంటుంది. ఉద్యోగులకు ఎదురైన ఒడిదొడుకులు సమసిపోతాయి.

మకరం: బంధువుల నుంచి ఒత్తిడి ఎదురైనా అధిగమిస్తారు. ఇతరుల విషయాలకు, వివాదాలకు దూరంగా ఉండాలి. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి.

కుంభం: చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆత్మీయులతో సంతోషంగా గడుపుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వివాదాలు పరిష్కారమవుతాయి.

మీనం: వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆస్తి లాభం పొందుతారు. అనుకూలంగా ఉంటుంది.

ఆరోగ్యం



కేరట్ జ్యూస్‌తో లాభాలు

క్యారెట్‌ను తరచూ మనం పలు వంటల్లో వేసుకుంటూనే ఉంటాం. వీటితో కొందరు కూర వండుకుంటారు. కొందరు పచ్చడి చేసుకుంటారు. అయితే ఎలా తిన్నా క్యారెట్‌తో మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలే కలుగుతాయి. ఎందుకంటే క్యారెట్‌లో మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మనకు కలిగే పోషకాహార లోపాన్ని దూరం చేస్తాయి. అలాగే అనారోగ్య సమస్యలను నయం చేస్తాయి. ఈ క్రమంలోనే రోజూ ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్‌ను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. మహిళలు నిత్యం ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్‌ను తాగితే రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయి.
2. క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ, బీటా కెరోటీన్‌లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపును పెంచుతాయి. వయస్సు మీద పడడం కారణంగా వచ్చే ముడతలు తగ్గిపోతాయి. ముఖ సౌందర్యం పెరుగుతుంది. చర్మం మృదువుగా మారుతుంది.
4. గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. రక్త సరఫరా పెరుగుతుంది. రక్తం ఎక్కువగా తయారవుతుంది.
5. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు క్యారెట్ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. స్వల్ప అనారోగ్యాలను కూడా తట్టుకునే శక్తి వస్తుంది.
7. ఎముకలు దృఢంగా మారుతాయి. నరాల బలహీనత పోతుంది. జీర్ణ సంబంధ సమస్యలు దూరమవుతాయి. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం తగ్గుతాయి.

చరిత్రలో ఫిబ్రవరి 26

1802 : సుప్రసిద్ధ ఫ్రెంచి నవలా రచయిత, కవి, నాటక రచయిత, వ్యాస కర్త విక్టర్ హ్యూగో జననం (మ.1885).
1829 : బ్లూ జీన్స్ ని రూపొందించిన తొలి సంస్థ లెవీ స్ట్రాస్ అండ్ కో సంస్థ స్థాపకుడు లెవీ స్ట్రాస్ జననం (మ.1902).
1932 : ప్రముఖ సామాజిక సేవకురాలు హేమలతా లవణం జననం (మ.2008).
1869 : నిజాం పరిపాలకులలో ఐదవ అసఫ్ జా అఫ్జల్ ఉద్దౌలా మరణం (జ.1827).
1982 : ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ క్రికెట్ ఆటగాడు ఎలకా వేణుగోపాలరావు జననం.
1887 : పాశ్చాత్య వైద్యం లో పట్టాపొందిన మొట్టమొదటి మహిళా వైద్యురాలు ఆనందీబాయి జోషి మరణం (జ.1865).
1962 : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు మొదటి సభాపతి అయ్యదేవర కాళేశ్వరరావు మరణం (జ.1882).
1975 : భారత్ లో మొదటి గాలిపటాల మ్యూజియం శంకర కేంద్ర అహ్మదాబాదులో ప్రారంభం.



అయ్యదేవర కాళేశ్వరరావు (జనవరి 22, 1882 - ఫిబ్రవరి 26, 1962) స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు మొదటి స్పీకరు. ఈయన జీవిత చరిత్ర నవ్యాంధ్రము - నా జీవిత కథ అనే పుస్తక రూపంలో వెలువడింది.

వీరు కృష్ణా జిల్లా నందిగామలో లక్ష్మయ్య, వరలక్ష్మమ్మ దంపతులకు 1882 సంవత్సరంలో జన్మించారు. 1901లో బి.ఎ. పరీక్షలో ఉత్తీర్ణులై నోబుల్ కళాశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. తరువాత బి.ఎల్. పరీక్షలో నెగ్గి విజయవాడలో న్యాయవాదిగా పనిచేశారు. జమిందారీల చట్టం విషయంలోగల విశేష పరిజ్ఞానం మూలంగా పలువురు జమిందారులకు లాయరుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమం, సంఘసేవ రఘుపతి వెంకటరత్నం నాయుడు గారి ప్రభావం వలన వీరిలో సంఘ సంస్కరణపై మక్కువతో బ్రహ్మ సమాజ కార్యక్రమాలలో కృషి చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలోను, హోంరూలు ఉద్యమంలోను వీరు పనిచేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలోని అన్ని ఉద్యమాలలోనూ వీరు ఉత్సాహంగా పాల్గొని కారాగార శిక్షను అనుభవించారు. రాజకీయాలతో పాటు వీరు గ్రంథాల ప్రచురణలో శ్రద్ధ వహించారు.

శ్రీవేంకటేశ్వర వైభవము

విశేషదినములయందు విశేష ఐరణములు అనగా 1 రత్న కిరీటము, మేరుపచ్చ (గారుత్మతము), రత్నమయ చక్ర శంఖములు:- రత్నమయ కర్ణ పత్రములు, రత్నమయ వైకుంఠహస్తము, రత్నమయ కటి హస్తము రత్నమయమగు మకరకంఠి (మూడు తరగతులుగా వుండును) సువర్ణ పీతాంబరము- ఈ పదిరత్నాభరణములు సమర్పించబడుచుండును. కొన్ని కొన్ని దినములయందు వేరుగా సంర క్షింపబడి యున్న సువర్ణాభరణములు రత్నాభరణములు రత్నహారములు పలువిధములైనవి ఉత్సాహానుగుణముగా సమర్పించబడుచుండును.

ఇటుల శ్రీ స్వామివారికి అమూల్యములగు వస్త్రములచేతను, ఆభరణములచే తను హార పులచే తను అతిర పుణీ పువుగా వైభవాలంకారము పూర్తి అయిన పిమ్మట అంతర్ద్వారము తలుపులు తీసెదరు.

సువర్ణలక్ష్మి అభిషేకము

శ్రీస్వామివారి వక్షస్థలమునందు సువర్ణ ప్రతిమా రూపముగా వేంచేసియున్న శ్రీలక్ష్మీతాయార్లవారికి గర్భాలయమునందు సమంత్రక ముగా పరిమళముతోను హరిద్రతోను అభిషేకము జరుగును. దక్షిణ భాగమున అధి కారులు, శ్రీవైష్ణవస్వాములు అందరు కులశేఖరపడికి ముందుభాగమునకు వచ్చియుందురు. అర్చకుడు పంచపాత్రములతో కూడిన వెండిపళ్లెరమునందు శ్రీలక్ష్మీ తాయార్లవారిని సువర్ణపాత్రము పైన స్థానకములో వేంచేపుచేసి శ్రీతాయా వారికి అభిషేకానుగుణములగు ఉపచారములను సమర్పించి పంచ పాత్రములలోని పరిమళ తీర్థమును సువర్ణశంఖముతో తీసుకొని భక్తితో విధేయతతో "హరి: ఓమ్', 'హిరణ్యవర్ణాం హరిణీం' అని శ్రీ సూక్తమును పఠించుచూ అభి షేకము చేయనారంభింపగానే వేద పూతగాత్రులగు వేదపారాయణ పరులు అర్చక ముఖోద్గతమైన ఆ వాక్యము ననుపఠించుచూ శ్రీసూక్తమును అతి శ్రావ్యముగా పఠించు చుందురు. అర్చకుడు శ్రీతాయార్లవారికి ఆ శ్రీసూక్తముతో పరిమళాభిషేకమును హరిద్రాభి షేకమును పూర్తిచేసి ధోతవ స్త్రముతో (తుడిచెడు పొడివస్త్రముతో) తడిలేకుండునట్లు తుడిచి అనువైన సరిగపట్టు వస్త్రమును ధరింపజేసి తిలకమునుదిద్ది

తోమాల సేవ



శ్రీవారి వక్షస్థలములో దక్షిణ భాగమున సువర్ణహారముచే మహాభరణముగా వేంచేపుచేయుదురు. భూదేవీవారును శ్రీవారి వక్షస్థలములో వామభాగమున సువర్ణ ప్రతిమా రూపముగా వేంచేపు అయియుందురు. ఇది అనాది ఆచారము. ఇటుల మనోహర వస్త్రభూషణాద్యలంకృతులై వక్షస్థలమునందు శ్రీభూదేవులతో ప్రకాశించు శ్రీస్వామి వారికి నీరాజన పాత్రముచే కర్పూర హారతిజరుగును. ఇదియే అభి షేకమహోత్సవము.

మాధ్యాహ్నికారాధనము

ఇటుల శ్రీస్వామివారికి శ్రీతాయర్లవారికి శుక్రవారాభి షేకాలంకా రాదులు పూర్తి అయిన పిమ్మట శ్రీవారి మాధ్యాహ్నికారాధనమునకు గాను మరియొక అర్చకుడు అహ్నిక కర్మల నాచరించి మర్యాదలతో శ్రీవారి సన్నిధానమునకు వచ్చి చేరును. పిమ్మట శ్రీ జియ్యంగార్లు మామూలు ప్రకారము యమునత్తు రైకి వెళ్లి తులసీ పుష్పములు పుష్పమాలలుకల వేణుమయ పాత్రమును తెచ్చి శ్రీవారి సన్నిధానమున ఉంచెదరు.

తోమాల సేవ

అర్చకుడు శ్రీవారికి ఆరాధనము ప్రారంభించి మధ్యాహ్నోచిత ములగు ఉపచారములను సమర్పించి తోమాల సేవ ప్రారంభించును. జియ్యంగార్లు, అధ్యాపకులు, శ్రీవైష్ణవస్వాములు సిరియతిరుమడల్? అను (72) దివ్య ప్రబంధ పాశురములను గానము చేయుచుందురు. తోమాల సేవ పూర్తికాగానే మంత్రపుష్పము జరిగి హారతి జరుగును.

అర్చనము

వెంటనే అష్టోత్తర శతనామార్చనము, హారతి జరుగును. మాధ్యాహ్నిక నివేదనము (రెండవ ఘంట)

అప్పుడు పాచక కైంకర్యపరులు శుక్రవార నిమిత్తకమగు ప్రసాద ములు భక్ష్యభోజ్యాదులు శైత్యోపచారమునకై వడపప్పు, పానకము మామూలు ప్రసాదములు తెచ్చి శ్రీవారికి పురోభాగమున నుంచి వెళ్లెదరు. మంటానాదము ప్రారంభమగును. అర్చకులు అంతర్ద్వారము తలుపులువేసి శ్రీవారికి ప్రశస్త ముగా నివేదనము చేయుదురు. నివేదనము పూర్తికాగానే తలుపులు తీయుదురు. మంటానాదము శమించును. పాచక కైంకర్యపరులు ప్రసాదములను నిర్ణీత స్థానములకు చేర్చెదరు. అర్చకుడు శ్రీవారి పరివారదేవతలకు బలిని సమర్పించి శేషమును భూతపీఠమున చేర్చును. ఈ సమయములో ఇతర దేవులకు శ్రీ భాష్యకారులవారికి నివేదనము జరుగును.

చలో గుంటూరును విజయవంతం చేయాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసిస్తూ మార్చి 3న నిర్వహిస్తున్న చలో గుంటూరు కార్యక్రమానికి దళితులు సంఘటితంగా తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సమితి జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఈ సమావేశంలో సమితి జిల్లా ప్రధానకార్యదర్శి బి.వెంకటరావు, సభ్యులు గుడాల రాంబాబు, మాదిశ అప్పలరాజు, సుబ్బలక్ష్మి, సత్యనారాయణ, ప్రకాష్, జార్జి, ఉష, సత్యరాజ్, సీపీఐ నాయకులు వైఎన్ భద్రం, దొరబాబు, కోన లక్ష్మణ్ పాల్గొన్నారు.

శ్రీవారి కల్యాణానికి సన్నాహాలు



కల్యాణానికి ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పట్టణంలోని విజయరామరాజుపేట ప్రధాన కూడలిలోని ఏకాదశి పర్వదినం రోజున సోమవారం జరిగే శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. భీమరశెట్టి శ్రీను (సిల్క్ భవాని) ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో స్వామి ఉత్సవమూర్తులను శాస్త్రోక్తం ప్రకారం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు వీలుగా భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. సుమారు 30 జంటలు ఈ కల్యాణ మహోత్సవం పాల్గొంటారని చెప్పారు. అనంతరం ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు.

26న షిరిడిసాయి జ్ఞానమందిరం దర్బార్ ప్రతిష్ట



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41 వార్డు, సుభాష్‌నగర్, ఊర్వశి జంక్షన్ ఐటిఐ కూడలిలో ఈ నెల 26 శ్రీ షిరిడి సాయి జ్ఞానమందిరం సహిత సాయి దర్బార్ ప్రతిష్ట మహోత్సవములు జరుగునని ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఉదయం నుంచి స్వామివారికి విశేష పూజలు అర్చనలు జరగని మధ్యాహ్నం నుండి అన్న సమారాధన కార్యక్రమం జరుగునని తెలిపారు. ఈ సాయి దర్బార్ ప్రతిష్టా మహోత్సవాలు ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ అంపోలు సాయి రాజేష్ శర్మ పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ నేతేటి రుద్ర వర్ధన్ నాగేశ్వరశర్మ ఆధర్యంలో వేద పండితుల ఆలయ కమిటీ గ్రామ పరిసర గ్రామ భక్త జనులు సహాయ సంపత్తితో ఈ కార్యక్రమం జరిపించండని కమిటీ వర్గాలు తెలిపాయి.

ఉచిత వైద్య శిబిరం



ఎన్‌ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డు మర్రిపాలెం వుడా లే అవుట్‌లో కాన్ఫి డెంటల్ కేర్, వైద్యరాజ్ ఔషధశాల (కేరళ ఆయుర్వేదిక్ వైద్యశాల) సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చికిత్స నిమిత్తం సాధారణ వైద్యపరీక్షలు,ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. వచ్చిన వారికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి పైగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనుషా, జి దేవిక, కె శ్రావణి, డాక్టర్ రాజేష్, కాలనీ వాసులు వివి సూర్యనారాయణ వాసుదేవరావు చౌదరి, మురళీ పట్నాయక్, దాడి సూర్యనారాయణ పాల్గొన్నారు.

కట్టకపోతే కత్తిరింపు.. కడితే వేదింపు

ఈఎస్ఎల్ పథకం నిర్వహణలో అధికారుల వింత వ్యవహార శైలి



నూతనంగా నిర్మించుకున్న మరుగుదొడ్డి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: ఈఎస్ఎల్ పథకంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకపోతే విద్యుత్, తాగునీరు వంటి వాటి సరఫరా నిలిపివేస్తున్న అధికారులు తీరా ఏదో బాధపడి కట్టుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఈఎస్ఎల్ పథకానికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యత కల్పించి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకునే దిశగా చర్యలు చేపట్టింది. నిర్మాణం చేపట్టే లబ్ధిదారుడు ప్రభుత్వం 15వేల రూపాయలు నగదు మూడు విడతల్లో అందించాల్సి ఉంది. నిజానికి ఈ 15వేల రూపాయలు కూలీ ఖర్చులకే సరిపోతుంది. వరలు వేసి టాయిలెట్ నిర్మించుకున్న లబ్ధిదారుడు అదనంగా మరో 10వేల రూపాయలు ఖర్చు పెట్టాలి. అదే పక్కాగా ట్యాంకు కనుక నిర్మించుకుంటే నిర్మాణ వ్యయం 40వేల వరకు అవుతుంది. ప్రభుత్వం ఇచ్చే డబ్బులు చాలవనే భయంతో చాలా మంది నిర్మాణాలు చేపట్టడం లేదు. అటువంటి వారిపై అధికారులు కొరడ ఝళిపిస్తున్నారు. పోనీ అధికారుల మాటకు కట్టుబడి సొంత డబ్బుతో నిర్మాణాలు చేసుకున్న వారికి బిల్లులు చెల్లిస్తున్నారా అంటే అది లేదు. నిర్మాణాలు పూర్తయిన మరుగుదొడ్లల్లో సగానికి పైబడిన వాటికి పేమెంట్లు జరగలేదు. ఈ మిషన్‌లో భాగంగా నిర్మాణాలు చేపట్టిన వారంతా చిన్నా చితకా పనులు చేసుకునే బతికేవారే. సదరు నిర్మాణాల కోసం అయిన సొమ్మును అప్పుగా తెచ్చి ఖర్చు పెట్టిన వారే. అధికారుల నిర్లక్ష్యం వలన వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సత్వరమే పేమెంట్లు ఇచ్చి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

అధికారుల స్పందన సరిగా లేదు



పంచాయతీ ఆదేశాల మేరకు మరుగుదొడ్డి నిర్మించుకున్నా నిధులు అడుగుతున్నప్పుడల్లా ముఖం చాటేస్తున్నారు. అప్పులు చేసి రాత్రి పగలు కష్టపడి వీటిని నిర్మించుకున్నా నిధులు మంజూరు విషయంలో సిబ్బంది మాత్రం చొరవ చూపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

రాపేటి నాగమణి, తుమ్మపాల

నిధులు మంజూరు చేయరేమోనని భయంగా ఉంది.



పంచాయతీ సిబ్బంది తాలుకా అసమర్థత, అశ్రద్ధ వలన లబ్ధిదారుల పేర్లలో చాలా అవకతవకలున్నాయి. నూతనంగా నిర్మించుకున్న మాలాంటి వారిని పేర్లను తప్పించి ఎప్పుడో నిర్మించుకున్న వారికి నిధులు మంజూరు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంలో మభ్యపెట్టే మాటలు మానేసి నిధులను వెంటనే విడుదల చేయాలి.

కొణతాల నాగమణి, తుమ్మపాల

ఘనంగా మోదకొండమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని బట్లపూడి, రాయుడుపేట గ్రామాలలో మోదకొండమ్మ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే గ్రామస్తులు ప్రతీ ఇంటి నుంచి కుటుంబ సమేతంగా అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అగ్నిగుండాలు తొక్కారు. అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకున్నారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, ఎంపీటీసీ జెర్రిపోతుల ఉమామహేశ్వరి, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసులు కన్నా పోల్స్ మేలు



సిగ్నల్ కోసం వేచి ఉన్న వాహనచోదకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి ట్రాఫిక్ వ్యవస్థకు సంబంధించి పోలీసుల కన్నా సిగ్నల్ పోల్స్ బాగా పనిచేస్తున్నాయి. నాలుగురోడ్ల కూడలిలో ఉన్న సిగ్నల్ స్తంభాన్ని ఒక లారీ ఢీకొన్న తరుణంలో చాలా రోజులు పాటు అక్కడ సిగ్నల్ వ్యవస్థ నిలిచి పోయింది. ట్రాఫిక్ విభాగంలో పనిచేసే హోంగార్డులు వాహనాలను అదుపు చేసేవారు. అయితే వాహనదారులు వీరి సూచనలను ధిక్కరించి ముందుకు సాగేవారు. కానీ జిల్లా అధికారులు దాన్నాళ్ల నుంచి ఇక్కడ సిగ్నల్ పోల్ ఏర్పాటుకు శ్రమించారు. ఎట్టకేలకు సిద్ధించింది. ట్రాఫిక్ పద్ధతిలోకి వచ్చింది. పోలీసులు లేకున్నా వాహనాలు ఎర్ర బల్బు చూసి ఆగిపోతున్నాయి. ప్రయాణం క్షేమంగా ఉంది. అడపాదడపా కూడలిలో జరిగే ప్రమాదాలు ఆగిపోయాయి. పైపెచ్చు క్రమశిక్షణ కూడా వచ్చింది. మొత్తానికి జనం పోలీసులకి భయపడకపోయినా ట్రాఫిక్ సిగ్నల్ చూపించే కరెంట్ పోల్స్‌కు విలువనిస్తున్నారు.

ఘనంగా అవతార్‌బాబా జన్మదిన వేడుకలు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అవతార్‌మెహర్‌బాబా 124వ జన్మదిన వేడుకలు అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున ఐదు గంటల నుంచి ప్రార్థనా గీతాలతో ప్రారంభమైంది. పతాకావిష్కరణ కార్యక్రమాన్ని సుందరయ్య ఆవిష్కరించారు. మెహర్ ప్రేమికులు మాజీ మండల అధ్యక్షురాలు గంగుపాం జలజ, నాగఅప్పారావులు పతాకావిష్కరణ, విశిష్టతను తెలియజేశారు. కామ, క్రోధ, మదు మాత్యాలను, అహంకారాలను వదిలి ప్రేమతో మెలిగిననాడే మానవ జీవితం ధన్యమవుతుందని బాబా తెలిపారన్నారు. 64 లక్షల జన్మల అనంతరం మానవజీవితం మనుగడలో ఉంటుందని ఆయన తెలిపారు. తుమ్మపాల మెహర్ బాబా కేంద్రంలో 124వ జన్మదిన కేకును సెంటర్ అధ్యక్షుడు రాపర్తి వెంకటరావు, గండేపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి భక్తులకు పంచారు. అనంతరం నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంతులూరి గోపా లరాజు సతీమణి మెహర్‌దేవి, మం త్రి ఫాహిమా, బీఆర్టీ కాలనీలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని గంగుపాం జలజ, టెంకాల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మెహర్‌బాబా సెంటర్‌లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగుపాం నాగేశ్వరరావు, నాగయ్య, నాగఅప్పారావు, ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.

28న విశాఖలో వామపక్షాల ఆధ్వర్యంలో మహాధర్నా



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు వైఎన్ భద్రం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్ సాధనకై ఈ నెల 28న విశాఖ డీఆర్ఎం ఆఫీసు వద్ద వామపక్షపార్టీల ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు వైఎన్ భద్రం విజ్ఞప్తి చేశారు. ఆదివారం గోవిందరావు భవనంలో జరిగిన సమావేశంలో భద్రం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు బిజెపీ ద్రోహం చేయగా, టీడీపీ మోసం చేసిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడిచిన విభజన చట్టంలో ఇచ్చిన ఏ ఒక్క హామీకూడా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా జెండాలను, అజెండాలను పక్కన పెట్టి అన్ని రాజకీయపార్టీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీకి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 28న విశాఖ డీఆర్ఎం ఆఫీసు వద్ద ఉదయం పది గంటలకు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆడారి అప్పారావు, కోరిబిల్లి శంకరరావు, కోన లక్ష్మణ, సిద్దా గోవిందరావు, కర్రి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విక్టోరియ హాస్పటల్‌లో స్వచ్ఛ భారత్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాబాహారదేవ్ సింగ్ జీ మహారాజ్ జన్మదినం సందర్భంగా గవర్నమెంట్ విక్టోరియ హాస్పటల్‌లో సంత్ నిరంకారీ మిషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు మిరిపురిప్రేమ్‌జీ ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి విక్టోరియ హాస్పటల్ సూపరిటెండెంట్ హేమలత, ప్రేమోజీ మాట్లాడుతూ ఒక్క విశాఖపట్నంలోనే కాకుండా దేశవిదేశాలలో రైల్వేస్టేషన్లు, హాస్పటల్స్‌లలో చేయుటకు సంత్ నిరంకారీ మిషన్ వారుకి ఆదేశమిచ్చారు. ప్రభుత్వ హాస్పటల్స్, ప్రైవేట్ హాస్పటల్స్‌లలో పరిసరప్రాంతాలు శుభ్రపరిచి, హాస్పటల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందిందామని తెలిపారు. గర్భిణీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆవరణలో శుభ్రపరిచామని, అన్నారు. మానవసేవయే మాధవ సేవగా ప్రతి ఒక్కరు సేవాభావం అలరచుకొని తోటి వారికి సహాయ పడాలనే నినాదంతో సంత్ నిరంకారీ మిషన్ ఇలాంటి గొప్ప సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 400 పైగా సేవాదళ్ సభ్యులు, వారితోపాటు పి.వి.రావు, బి. వెంకటరావు, శర్మాజీ, రాజీవిల్, గద్దిపిల్లి రాము పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్ జీవియంసి పరిధి 58వ వార్డులో 30 లక్షలరూపాయలతో నిర్వహించనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు శనివారం భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా 10 లక్షలరూపాయలతో కుసుమహతరి ఆశ్రమం నుండి నిర్మించనున్న సిసి రోడ్లకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఇదేవార్డులో గల శాతవాహన నగర్ ఏరియాలో మరో 10 లక్షలరూపాయలతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లకు భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. యాదవ జగ్గరాజు పాలెంలో కల్వర్టు నిర్మాణం కొరకు కేటాయించిన 10 లక్షల రూపాయలతో ఏర్పాటుకు భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు లేళ్ళ కోటేశ్వరరావు, కర్రి ఈశ్వరరావు, కనకరాజు, గొలగాని సన్యాసిరావు, బొండా ఎల్లాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ అవగాహన సదస్సు



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసి 49 వార్డు క్రాంతి నగర్ శ్రీ సాయి లత స్కూలులో సైన్సు అవగహన సదస్సు లెక్చరర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి పాల్గొన్ని విద్యార్థులు తయారు చేసిన పరికరాలు అందులో మట్టితో తయారు చేసిన బొమ్మలు, వంటింటి పరికరాలు, పూర్వకాలం వస్త్ర సామగ్రిలను పరిశీలించారు. ఈ సైన్సు అవగహన సదస్సు 200 విద్యార్థు లు పాల్గొన్నారు. శ్రీ సాయిలత ప్రిన్సిపాల్ దుర్గ మాట్లాడుతూ నీటి విలువ ను విద్యార్థులు తెలియజేయడం నాకు చాల గర్వంగా ఉంది అన్నారు, ఎల్.పి.ఓ.. భాగ్యలక్ష్మి మా సైన్సు అవగహన సదస్సు వచ్చి నందుకు మాకు చాల ఆనందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సర్వీసు షేమ్, విశాఖపట్నం, టీచర్స్ పాల్గొన్నారు.

గ్రామ ఆధ్యాత్మిక మహోత్సవాలు



గాజువాక : న్యూస్‌లీడర్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం కొత్త గాజువాక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ ఆధ్యాత్మిక మహోత్సవాలు ప్రజలకు చక్కని ఆధ్యాత్మికతను అందించే సాధనలు అని గాజువాక వర్తకసంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు తెలిపారు. కార్యక్రమంలో బాగంగా ఆదివారం వెంకన్నపాలెం గీతా పాఠశాలలో గ్రామ ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న తిప్పల చిన అప్పారావు ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిలోని ఆవేశాన్ని తొలగించి శాంతిని అందించేదే ఆధ్యాత్మిక చింతన అని తెలిపారు. మనస్సును మంచి వాతావరణం లోకి తీసుకు వచ్చేందుకు గ్రామ ఆధ్యాత్మిక మహోత్సవం ప్రజలకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. ప్రపంచ శాంతిని కోరుకునే ఏకైక సంస్థ బ్రహ్మకుమారీస్ సంస్థ ఒక్కటే నని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలచే ఆధ్యాత్మిక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ బికె యర్రయ్యమ్మ, బికె సత్తెమ్మ, కొత్త గాజువాక శాఖ ఇంచార్జ్ బికె మణి, బికె మమత, బికె సరళ, బికె భవానీ, బికె అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

18వ వార్డు అవుట్ గేట్ డౌన్లో 22 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీతల అమరేంద్ర, ప్రసన్న కుమారి, బైరెడ్డి పోతనరెడ్డి, మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు
న్యూస్‌లీడర్ , విశాఖపట్నం,



మైక్యూర్‌లో గర్భిణులకు అవగాహన వారోత్సవాలు



గర్భిణులకు అవగాహనక కల్పిస్తున్న మైక్యూర్ వైద్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ లోని మైక్యూర్ ఆసుపత్రిలో గర్భిణుల అవగాహనా వారోత్సవాలు భాగంగా గర్భిణులకు అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు విశాఖపట్నం నలుమూలల నుంచి గర్భిణులు ఈ కార్యక్రమానికి విచ్చేసారు. గర్భిణులు ఎటువంటి పౌష్టిక ఆహారం తీసుకో వాలి, ఫోలిక్ ఆసిడ్, కాల్షియమ్, ఐం ˊన్, మాంస కృతులు, ప్రొటీన్ సప్లిమెం ట్స్ ఉపయోగాలు, గర్భిణులు అవస రమైన స్నానం గులతో పాటు మానసిక ఉల్లాసం కోసం వ్యాయామం, వినోదం వంటి పలు ఉపయోగకరమైన విషయాలను ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణుల బృందం డాక్టర్ విద్యారమ, డాక్టర్ రాధిక, డాక్టర్ సౌదామిని, ఫిటల్ మెడిసిన్ స్పెష లిస్ట్ డాక్టర్ మాధురి వివరించారు. వీటితోపాటు ఉపవాసాలు లేక మద్యం, పొగాకు మొదలగు మాదకద్ర వ్యాల వల్ల పుట్టబోయే బిడ్డపై ఎటువం టి ప్రభావం ఏర్పడవచ్చు అన్న విషయాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు నిర్దిష్ట సమయంలో బీపీ,మధుమేహ పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని సూచించారు. ఎటువంటి హైరి స్క్ డెలివరీ అయినా తీసుకోవటానికి మైక్యూర్ ఆసుపత్రి వైద్య బృందం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని అం దుకు అత్యాధునిక వైద్య పరికరాలు , గైనిక్, ఐసీయూలు ఆసుపత్రిలో కలవని తెలియజేశారు. విశాఖపట్నం పరిసర స్త్రీలకు ప్రతి శనివారం సాయంత్రం ఉచితంగా గర్భధారణ మరియు గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇం కా పలు విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహనను కల్పించేందుకు ఆసుపత్రి యాజమాన్యం ఉచిత ప్రెగ్నన్సీ అవేర్నెస్ క్లినిక్ పేరిట ఆసుపత్రిలో ప్రారంభిస్తుందని అందుకు ఎంతో ఆనందంగా ఉందని మైక్యూర్ ఆసుపత్రి అధ్యక్షులు పద్మజ , మహేష్‌లు తెలియజేసారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నిరాహార దీక్షకు

జనసేన సేవాదళ్ సంఘీభావం



దీక్షలో పాల్గొన్న జనసేన సేవాదళ్ సభ్యులు

టెక్కలి న్యూస్‌లీడర్ : టెక్కలి నియోజక వర్గంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో విద్యుత్ శాఖ ఒప్పంద కార్మికుల క్రమబద్దీకరణ కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో టెక్కలి నియోజకవర్గం జనసేన సేవదళ్ అధ్యక్షుడు కురాకుల యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సే మా పార్టీ యొక్క ముఖ్య ఉదేశ్యమని అన్నారు జనసేన పార్టీ నాయకులు సంఘీభావంతః కార్యక్రమంలో..నరసన్నపేట పలాస.టెక్కలి చెందిన జనసేన పార్టీ నాయకులు , కిరణ్కుమార్. రంజిత్ కుమార్.బమ్మిడి .సంతోష్. నారాయణరావు.శ్రీను,గోపి.హరీష్.పాల్గొన్నారు.

ప్రత్యేక ప్యాకేజీ కాదు ప్రత్యేక హోదా కల్పించాలి : కొణతాల



విజయనగరం: న్యూస్‌లీడర్ :రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ కాదని ప్రత్యేక హోదా కల్పిం చాలని ఈ దిశగా అన్ని రాజ కీయ పార్టీలు చిత్తశుద్ధితో ఉద్యమిం చాలని పార్ల మెంట్ మాజీ సభ్యులు కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశా రు. ఆర్‌అం డ్‌బి అతిథి గృహంలో ఉత్త రాంధ్ర జనఘోష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్లమెంట్ సాక్షిగా మోదీ రాజ్యాంగబద్దంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకుం టానని ప్రతిన చేసి వాటిని విస్మరించటం శోచనీయమన్నారు. వివిధ పార్టీ నేతలతో అన్ని జిల్లాలోనూ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ పెట్టి కార్యచరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రకు తక్షణమే 15వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ కూడా అవసరమన్నారు. 184వ నిబంధనను లోక్‌సభలో చర్చించి తదుపరి ఎం.పి. రాజీనామా చేయాలని, దానికి తెలుగుదేశం కూడా ముందుకు వస్తే అన్ని పార్టీల మద్దతు లభిస్తుందని సూచించారు. ప్రత్యేక హోదా ఇస్తానంటేనే ఢిల్లీకి వెళ్ళాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో 20శాతం నిధుల కేటాయించాలని కోరారు. గిరిజన విశ్వవిద్యాలయం, ఎయిమ్స్ ఆసుపత్రి, విశాఖ-చెన్నై కారిడార్, మెట్రో కెమికల్ కాంప్లెక్స పోర్టుకు అనుబంధంగా శాటిలైట్ పోర్టు హైకోర్టు బెంచ్ ఇత్యాది హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీయలో హైకోర్టు ఏర్పాటు ఆంధ్రుల హక్కుగా భావించాలని తెలిపారు. 5వ తేదీన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చాలని దానికి అంతా సహకరించాలని కోరారు. రాయలసీయలో మరో దేశ రాజధాని ఏర్పాటు చేయాలని అలాగే సుప్రీంకోర్టు కూడా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ నుంచి కామేశ్వరరావు, లోక్ సత్తా రాష్ట్ర నాయకులు భాశెట్టి బాబ్జీ, యడ్ల ఆదిరాజు, చనుమోలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం : సీఎం



సీఎంకు వినతి పత్రం అందిస్తున్న శ్రీనుబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ విమానాశ్రయంలో ఆయనను కలిసిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై సీఎంకు వినతి పత్రం అందించారు. జర్నలిస్టులకు ఇళ్ళు నిర్మించి అందజేయాలని ఇందు కోసం బడ్జెట్‌లో అవసరమైన నిదులు కేటాయించాలని కోరారు. అందుకు సానుకూలంగా సీఎం స్పందించారు. తదుపరి మంత్రి నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టుల అం శాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గా రావు, తదితరులు వున్నారు.

పాపాహోమ్‌ను సందర్శించిన రష్యన్ ఇంజనీర్లు



పాపాహెూవమ్ పిల్లలతో రష్యన్ ఇంజనీర్లు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖపట్నం నావల్ డాక్‌యార్డుకు ఇంజినీరింగ్ పని మీద విచ్చేసిన రష్యన్ ఇంజినీర్లు పోలీస్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పాపాహోమ్‌ను సందర్శించారు. అనంతరం అక్కడ పాపాహోమ్ బాలురతో కలియ తిరిగి వారితో మాట్లాడి వారిని అభినందించారు. పాపాహోమ్ అధ్యక్షులు పి.సత్యన్నారాయణ పాపాహోమ్ నిర్వహి స్తున్న తీరును పిల్లలను క్రమశిక్షణతో పెంచుతున్న పద్ధతిని వివరించారు. పాపాహోంను నిర్వహిస్తున్న తీరును తెలుసు కొని రష్యన్ ఇంజనీర్లు ప్రశంసించారు. పాపాహోం పిల్లలకు రష్యన్ ఇంజినీర్స్ చాక్లెట్లు, బిస్కెట్లు అందజేసి పాపాహోమ్‌కు ప్రత్యేకంగా 21,500 క్రీడా సామగ్రిని కొనుగోలు చేసేందుకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రష్యన్ ఇంజినీర్స్ వాలేరై వర్చనాంకో, ఎలిహ త్రియినివ, గ్రిగెర్రి కొలొవిన్, అండేరి దిగరేవు, లవనోవ, ఐవన్‌కనియన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో ఉన్న అక్రమ లేఅవుట్లను గుర్తించడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాయపు సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఉడా అధికారులతో అధికార, అనధికార లేఅవుట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భోగాపురం, ఎస్.కోట, కొత్తవలస, డెంకాడ మండలాల్లో అత్యధికంగా అనధికార లేఅవుట్లు వేస్తున్నారని, వాటిని గుర్తించడానికి పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఓలతో బృందాలను ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ, గెడ్డ పోరంబోకు భూములు అక్రమణలకు గురైనట్లు మా దృష్టికి వచ్చిందని, అటువంటి భూములను అక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. లేఅవుట్లు వేసేటప్పుడు లేఅవుట్ విస్తీర్ణంలో 10 శాతం భూమిని పంచాయతీ పేరుమీద రిజిస్టర్ చేయాలని చెప్పారు. లేఅవుట్లకు పంచాయతీ అనుమతులు తీకుని. పంచాయతీ ద్వారా ఉడా అనుమతులను ఆన్‌లైన్‌లో పంపించాలని, ఆన్‌లైన్ సేవలను తప్పనిసరి చేయాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా లేఅవుట్లు వేస్తున్నారని పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. సర్వేయర్ల కొరత ఉంటే లైసెన్స్‌డు సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో 353 అనధికార లేఅవుట్లు, 367 అధికార లేఅవుట్లు ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్‌ఎస్ రాజ్‌కుమార్, ఆర్‌డిఓ జె.వి.మురళి, విజయనగరం తహశీల్దార్ టి.గోవింద, ఉడా ప్లానింగ్ అధికారి డి.సుశీల, పలువురు తహశీల్దార్లు, ఇఓపిఆర్‌డిలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి ఆలయ ఖాతాలు పరిశీలన



కొత్తమ్మతల్లి రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయానికి సంబంధించిన 2016-17 ఖాతాలు రికార్డులను దేవాదాయ, ధర్మాదాయశాఖాధికారులు సిహెచ్ యర్రన్నాయుడు, కె. రాజకుమారిలు పరిశీలించారు. ఈ సందర్భంగా గత యేడాది ఆలయానికి వచ్చిన అదాయ, వ్యయం ఇతర అభివృద్ధికి కేటాయించిన నిధులు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయమేనేజర్ వాకచర్ల రాధాక్రిష్ణ ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న మీసాల గీత

విజయనగరం : పూల్‌బాగ్ కాలనీలో నివాసం ఉంటున్న విజయనగరం పట్టణానికి చెందిన దొంతలశెట్టి సౌమిత అనే బాలిక క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి రూ.2 లక్షలు చెక్కును ఆమె తల్లిదండ్రులకు మీసాల గీత అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరు ఆర్థికంగా కొంత ఉపశమనం పొందామని సంతోషం వ్యక్తం చేశారు. విజయనగరం పట్టణానికి చెందిన మొహమ్మద్ జఫ్రుల్లా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ మరణించిన సందర్భంలో భార్యకు రూ.40వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. వారు ఈ స ందర్భంగా పేదలకు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న సహాయ సహకారాలను గురించి కొనియాడారు.

ఘనంగా యల్లారమ్మ సిరిమానోత్సవం

మెంటాడ, న్యూస్‌లీడర్ మన రాష్ట్రంలో, మనదేశంలో ఎన్నో పండుగలు వస్తాయి. సంక్రాంతి, దీపావళి పండుగల కంటే మండ లంలో పెదమేడపల్లి గ్రామంలో జరుగు సిరియాల యల్లారమ్మ పండుగను ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ కార్యకర్తలు పూడి ధనుంజయరావు, గ్రామ వైస్ సర్పంచ్ రెడ్డి తిమరన్న, రెడ్డి ఉమామహేశ్వరరావు, రెడ్డి శ్రీనివాసరావు, చుక్క ఎర్రి నాయుడు, పూడి వెంకటరావు, గ్రామ సర్పంచ్ ఎడ్ల అప్పలనా యుడు పర్యవేక్షణలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

మార్చి 8న ఆశావర్కర్ల చలో విజయవాడ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మార్చి 5న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సంద ర్భంగా గత 12సంవత్సరాలుగా జీతం కోసం పోరాడుతున్న ఆశా వర్కర్స్‌కు న్యాయం చేయాలని, జీతం రూ.6వేలు చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్‌తో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మార్చి 8న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ పిలుపులో ఆశా వర్కర్స్ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ గ్రేటర్ విశాఖ నగర కమిటీ కోరింది కేరళ, కర్ణాటక, హర్యానా, బెంగాల్, రాజస్థాన్, త్రిపుర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకంతో పాటు గౌరవ వేతనాన్ని చెల్లిస్తున్నాయి. మన పక్కనే వున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 6వేల రూపాయలు వేతనాన్ని ఆశా వర్కర్స్‌కు చెల్లిస్తోంది. పొరుగు రాష్ట్రాల్లో వేతనాలు పెంచినట్టు ఇక్కడ కూడా అమలు చేయాలిన అందుకని మార్చి 8న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నిచ్చాం. సమాజంలో, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన సేవలం దిస్తూ ప్రజలకు ప్రత్యక్షంగా అందుబాటులో వుండి, ఎక్కువ శ్రమ చేస్తున్న ఆశా వర్కర్స్‌కు 6వేల రూపాయలు జీతం చెల్లించే వరకు పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. చలో విజయవాడకు పెద్దఎత్తున ఆశాలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పథకాలపై అవగాహన పెంపొందించు కోవాలి



ప్రభుత్వ పథకాలుపై అవగాహన కల్పిస్తున్న లీలాప్రసాద్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలుపై అవగాహన పెంచుకోవటం ద్వారా ప్రగతి పథకంలో పయనించాలని నవయువ నిర్మాణ సంఘం అధ్యక్షుడు కె.లీలాప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలో గల కన్నేవలస పంచాయతీలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన నైబర్‌హుడ్ యూత్ పార్లమెంటు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుకన్య, సంమృద్ధి యోజన, యోగా దినోత్సవం, బేటి భచావో, బేటి పడావో, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గ్రామీణ ఉపాధిహామీ పథకాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నేవలస సర్పంచ్ కాళ్ళ గణపతి, సాంక్షరభారత్ గ్రామ కోర్డినేటర్ కె. శ్రీరాములు, యువజన సభ్యులు అల్లు శంకరరావు, ముద్దాడ వెంకటరమణ, తోట ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

26న డిఇసి మాత్రలు పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో ఈనెల 26న జాతీయ ఫైలేరియా దినోత్సవం సందర్భంగా డిఇసి, అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వి.వెంకటరావు స్పష్టం చేశారు. విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 23,08,697 మందికి మాత్రలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ప్రతి గ్రామంలో 600 జనాభాకు ఇద్దరు వాలంటీర్లను నియమించామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 57,71,742 డిఇసి మాత్రలు, 23,08,697 అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఒక డిఇసి మాత్ర, ఒక అల్బెండజోల్ మాత్ర మింగించాలని చెప్పారు. ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలకు రెండు డిఇ సి మాత్రలు, ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలన్నారు. 15 సంవత్సరాల వయస్సు పైబడినవారు మూడు డిఇసి మాత్రలు, ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు మాత్ర లు వేసుకోకూడదని సూచించారు. కీటక జనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్యూలెక్స్ దోమ కాటువలన ఫైలేరియా వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తున్ని కుట్టిన ఆడ క్యూలెక్స్ దోమ ఆరోగ్యవంతుల్ని కుట్టడం వలన వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా.సి.పద్మజ, జిల్లా మలేరియా అధికారి డా.రవికుమార్‌రెడ్డి, జిల్లా మాస్ మీడి యా అధికారి కె.లక్ష్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌లో ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ రేఖారాణి



బ్రాండిక్స్‌ను సందర్శిస్తున్న రేఖారాణి

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండలంలో ఇంద్రం సెజ్‌లో బ్రాండిక్స్ ఆపెరల్ సిటీ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ జి.రేఖా రాణీ పర్యటించి కంపెనీలో తయారవుతున్న దుస్తులను పరిశీలించారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బ్రాండిక్స్ కంపెనీలో ఒకే చోట 18 వేల మంది పనిచెయ్యడం గొప్ప విషయమన్నారు. బ్రాండిక్స్ ఇండియన్ పార్ట్నర్ దొరైస్వామి ఆమెకు పార్కు మొత్తాన్ని చూపించి కంపెనీ విషయా లపైన అవగాహన కల్పించారు. బ్రాండిక్స్ కంపెనీ ద్వారా గ్రామాల్లో, జిల్లాలో మధ్యతరగతి ప్రజలకు బ్రాండిక్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాలు, మహిళలకు ఉచిత వైద్య శిబిరాలు, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు బ్రాండెక్స్ కంపెనీ ఉచితంగా అందిస్తుందని దొరస్వామి ఆమెకి తెలియజేశారు.

విద్యార్థుల భవిష్యత్‌ను నిర్దేసించేది ఇంటర్మీడియటే!



వీడ్కోలు సభలో బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : విద్యార్థుల భవిష్యత్‌ను నిర్దేశించేది ఇంటర్మీడియట్ అని, అందువల్ల ప్రతీ విద్యార్థి ఇంటర్మీడియట్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఇంజనీరింగ్, మెడిసిన్, ఐఐటి, నిట్ వంటివి సాదించి తమ జీవిత కలలను సాకారం చేసుకోవాలని స్థానిక విక్టరీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ హెచ్.ఎస్.ప్రసాద్ అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన ఇంటర్ వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జరిగిన ఇంటర్ పరీక్షలలో 961 మార్కులు సాదించిన ఎం.మౌనికకు బంగారం ఉంగరాన్ని బహుమతిగా కాలేజీ తరుపున అందజేసారు. ఈ వీడ్కోలు సభలో కాలేజీ లెక్చరర్లు ఆనంద్, గౌరీ శంకర్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్ర భారతి పాఠశాల వార్షికోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విద్యార్థులే దేశ భవిష్యత్ అని రవీంద్ర భారతి పాఠశాలల నార్తాంధ్ర జోనల్ ఇంచార్జి ఎన్.వెంకటేష్ అన్నారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించిన రవీంద్ర భారతి పాఠశాల ద్వారకానగర్, దాబాగార్డెన్స్ శాఖల వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ మూర్తిమంత వికాసానికి దోహదపడే విద్యా విధానాన్ని రవీంద్ర భారతి విద్యాసంస్థలు అందిస్తు న్నాయన్నారు.దేశం ఆర్థికంగా, మేథో, సాంకేతికంగా ముందుండాలని, దీనికి విద్యార్థులే వెన్నెముకగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎన్.రవి ప్రసాద్ పాఠశాల ప్రధాన ఆచార్యురాలు ఎస్.వి రమణి ,శాంతితో పాటు పాఠ శాల పూర్వవిద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. విద్యార్థులు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బురాగంలో తెలుగుదేశం దళిత తేజం



టెక్కలి న్యూస్‌లీడర్ : తెలుగుదేశం టెక్కలి మండలం బురాగం పంచాయతీలో దళితవాడలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పేర మురలీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ సుందరమ్మ,మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు తెలుగుదేశం దళితుల అభివృద్ధికి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించినట్టు తెలిపారు ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ నిరుద్యోగులకు చిన్నతరహా పెట్టుకొనేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభివృద్ధి కి దోహదపడుతుందఅన్నారు ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాగది శేషగిరిరావు, మండల వైస్ ప్రెసిడెంట్, హనుమంతు రామకృష్ణ జిల్లా ఎస్సీ సెల్ కోశాధికారి ప్రీతిష్ చంద్ర,స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పుష్ప,ఎం.పురుషోత్తం, రవికుమార్ గాంధీ,సంజీవి రమేష్ రెడ్డి,వి ఆర్ ఎ, గణేష్,వాసు,తదితరులు హాజరయ్యారు.



సలీం సాహిత్య జాతీయ సదస్సు

22,23 ఫిబ్రవరి
యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప



కవిత్వం రసాభివ్యక్తి . కవిత్వం ఒక పరసువేది. కవిత్వం ఒక ఆల్కెమీ అన్నాడు తిలక్ అందుకే. నాకు అనిపిస్తుంది కవిత్వం ఒక గారడీ. ఇది వ్యతిరేక అర్థంతోనో, వెక్కిరింపుగానో అనడం లేదు. కవిత్వం ఒక గడసాని తాడు మీద నడిచే నడక వంటిది. చాలా నైపుణ్యం కావాలి. ఎంతో పెద్దదైన భావ సముద్రాన్ని ఒక్క చెంబాడు కవితలోకి పొదగాలి. పొంగి పొరలే ఉద్విగ్నతలన్నిటిని ఒడిసి పట్టి తీరుగా పేర్చి కూర్చి కవితామతల్లి జడలో పూబంతిలా తురమాలి. చెప్పదల్చుకున్న విషయం పైన సంపూర్ణ అవగాహన ఉండాలి, ఎంతవరకు విప్పి చెప్పాలి, ఎంతవరకుకప్పి ఉంచాలి , పాఠకులకు ఎంత వరకు మర్యాదనివ్వాలి, అర్థం చేసుకోమని వదిలి పెట్టాలి ఇవన్నీ కవికి గారడీ విద్యలే. సముద్రం గురించి సముద్రమంత చెప్పలేము కదా. అది ఒకోసారి ఒక్క అలగా, ఒకోసారి పెను ఉప్పెనగా కూడా వస్తుంది. అది కవి మానసిక స్థితి ని బట్టీ , అతని భావ సాంద్రతను బట్టీ ఉంటుంది. అంతేకాదు ఆ కవిత ఇతివృత్తాన్ని బట్టీ ఉంటుంది. శిల్పం అంటే ఫార్మ్ అండ్ స్ట్రక్చర్ అని మనం తీసుకుంటే ఒక కవి కవిత్వం లో ఈ అంశాలను కవిత నిడివి , కవి ఉద్దేశ్యం , కవి చెప్పిన విధానం ఈ మూడు అంశాలను పరిశీలించాలి. కవిత్వంలో వస్తువును బట్టే ఇవి అన్నీ వుంటాయన్నది అందరికీ తెలిసిన విషయమే. సలీం కవిత్వం లోని వస్తు విశ్లేషణ వైవిధ్యం రాధేయ గారు చెప్తారు గనుక నేను సలీం కవిత్వ శిల్పం గురించి నాకు తెలిసిన నాలుగు విషయాలు మీతో వినయంగా పంచుకోవాలనుకుంటున్నాను.

మనమైతే కవి, కథకుడు, నవలా కారుడు ఇలా అంటున్నాం కానీ ఆంగ్లం లో రచయితని పొయెట్ అనే అంటారు. పొయెట్ అంటే కేవలం కవిత్వమే రాస్తాడని అర్థం కాదు. సలీం కవిత్వం మూడు సంపుటాలు అతని వివిధ జీవన దశలలో వెలువరించినవి. 'నీలోకి చూసిన జ్ఞాపకం'(1999), 'ఆకులు రాలే దృశ్యం'(2005), 'విషాద వర్షం'(2013). వివిధ మానసిక దశల్లో కవి మనసు లో కదిలే భావ తరంగాలను కవితలుగా అభివ్యక్తీకరిస్తాడు. మొదటి కవితగా మనం సలీం కవిత్వాన్ని పట్టుకోవడానికి దొరికేది 'స్వాగతం' అనే కవిత. ఇది 1975 లో అంటే తన తొలి కథ 'మనిషి' కన్నా ఆరేళ్ళ ముందుగా తన పదునాలుగవ ఏట రాసినది. ఇది ఒక ఉగాది కవిత. కృష్ణ శాస్త్రి బాగా ఆగుపిస్తాడిందులో. అప్పటికింకా ఈ చిన్నారి కవికి స్వంత స్వరం రాలేదు. అందుకే 'నాకిక కుసుమ సౌరభాలు లేవు/సుధారస స్రవంతులు లేవు/మధుర దరహాసాలు లేవు/అధరామృతాలు లేవు/ బాధ పెట్టకు ఉగాది/ రాధ లేని ఈ మది/విధి కట్టిన సమాధి /కదిలిపోకు ఉగాది/కనుల నీరు నింపి పోకు/ఆగమనలేను నేడు/ నను దాటి సాగమనలేను/ నాకోసం కాకున్నా/నిల్చిపో ఉగాది/నిఖిలాంధ్ర హృద యం లో/గుడి కట్టుకుని నిల్చిపో"(12-4-1975).

ఉగాది కవిత అని తెలుస్తూనే ఉంది. అంత్య ప్రాసలుతో ఉండేదే కవి త్వమని భావించే రోజులవి. కవి ఇంకా పసి ప్రాసల గోడ దూకి ఫ్రీ వెర్స్ వచన కవిత్వం లోకి రాలేదు. ఈ కవితను గురించి చెప్పుకోవడానికి ఏమీ లేదు అనడానికి లేదు. కవిగా మొదలయిన సలీంలో ఈ విశ్వజనీనత అనే అంశం బీజ ప్రాయంలో ఉంది అనడా నికి ఈ కవిత నిదర్శనం. వ్యక్తిగతం నుండి మొదలై నిఖిలాంధ్ర వరకు వచ్చిన వైనం అగుపిస్తుంది. This shows a poet to be promising in the future. నేను నుండి నిఖిలాంధ్ర వరకు వచ్చాడు అంటే కృష్ణ శాస్త్రిని గెడ కర్ర ఊతంగా తీసుకుని ఒక్క అడుగు ముందుకు వేసే ప్రయత్నం చేస్తున్నాడు అని తెలుస్తోంది. సహజంగా తొలి నాళ్ళ కవిత్వం ఎవరిదైనా భావావేశం తో ఉంటుంది. శబ్ద లౌల్యం. పద లౌల్యం. తనకే అంతా తెలుసునని. తాను తెలుకున్నదంతా చెప్పేయ్యాలని అనిపిస్తుంది. ఇది ఒక మానసిక దశ. ఇలాంటి దశలోని కవితలు జీవితం పట్ల తన దృక్పథాన్ని , ఆశానిరాశల కలయికని ప్రతిబింపింప చేస్తాయి అలాంటి కవితలు కొన్ని 78, 79, 80 లో రాసినవి ఉన్నాయి. 1981 లో ఇరవయ్యేళ్ల యువ కుడు 'మనిషి' కథను రాశాడు అంటే అతని పరిశీలనా దృష్టి ఎంత సాంద్రమైనదో మనకి అర్థం అవుతుంది.

ఒక కవి ని కవిగా, కథకుడుగా విభజించలేము. అతని హృదయ ధర్మం బట్టి రాయాల నుకున్నది కవితగానో, కథగానో అభివ్యక్తి అయి ఉండవచ్చును. 'నేను కవిగానే మొదలయ్యాను' అని ఒకసారి నాతో చెప్పాడు. కానీ సలీంని కథకుడిగానే ఎక్కువ పరిగణిస్తుంది తెలుగు సాహిత్య లోకం. కొన్ని అమూర్త భావాలకి కవిత్వమే సరి అయిన లెట్ జెట్. భవిష్యత్తు జీవితం పట్ల భయాన్ని ఒక కవితలో అంటాడిలా "జీవితం ఎంత బరువు/పృథ్వని హృదిలో మోస్తున్నట్లు/నక్షత్ర శకలాలు/మెదడు మొదళ్లను కోస్తున్నట్లు/అంకుశం అంచున మొలకెత్తిన అంకురంలా/ప్రతి క్షణం బ్రతుకు భయం"(జీవితం, 1979). 18 యేళ్ళ కుర్రవాని మనో స్థితి ఇది. సమాజాన్ని అనునిత్యం పరిశీలిస్తూ ప్రతిస్పందిస్తున్న కవి 1998 లో ' కల్తీ క్రిమి సంహారక మందులు/భేషుగ్గానే పని చేశాయి/అరంగుళం పురుక్కి బదులు/అరడుగుల మనుషుల్నే మింగేసాయి/కత్తులూ , తూటాలే కాదు/తీర్చలేని అప్పు కూడా అణ్వాస్త్రమే/సామూహిక సంహారానికి/స్కోరు పెరిగే కొద్దీ/సంబర పడుతోందా ప్రభుత్వం!/ఎన్నెన్ని సార్లు ఉరితీయాలో దీన్ని?" ఈ కవితలోని ఆవేశం ఆక్రోశంతో ధర్మాగ్రహ ప్రకటన చేస్తున్నాడు కవి. సామాజిక అవగాహన కల్పిస్తూనే తన విప్లవాత్మక వైఖరిని కూడా వ్యక్తపరుస్తున్నాడు. ఇక్కడ కవి ఒక న్యాయాధికారి , ఒక తీర్పు నిచ్చే , ఒక సామాజిక వైఖరిని నిర్మించే నిర్మాత. తన అభిశంసను సూటిగా చెప్పే ధైర్యం గల యువ కవి అప్పటి సలీం.

ఇక తర్వాతి కవితా సంపుటం "ఆకులు రాలే దృశ్యం"(2005) లోకి వచ్చేటప్పటికి కవి ప్రపంచీకరణ భూతం ఆవహించిన దేశాన్ని చూస్తున్నాడు. 2004,2005లో రాయబడిన కవితల్లో డాలర్ల కామెర్ల రోగం అంటుకున్న కొడుకుల గురించి రాస్తాడు. 'ఏ పుట్టినరోజైనా/పొరపాటున/'అమ్మ బావున్నావా' అంటూ/ధ్వని తరంగాల్లోఅల్లుకుంటే చాలు/నాగబంధం లా మారి /బాధించిన పేగు బంధం లో / ఆ రోజంతా పులకింతలు/ఏడ్చి ఏడ్చి ఇంకిపోయిన కళ్ళు/కాంతి పుష్పాలౌతాయి/ఆమె శరీరం నిలువెల్లా/నవ్వుల వనం/ఇక్కడి అమ్మానాన్నలు /శిలువల్ని గుండెల్లో/ మౌనంగా మోస్తున్న/ ఏసుక్రీస్తులు"(కొడుకు.కామ్)

"నాగలిని మోస్తున్న రైతు తన శిలువను తానే మోస్తున్న ఏసు క్రీస్తులా ఉన్నాడు" అంటాడొక కవితలో గుంటూరు శేషేంద్ర శర్మ. ఈ కవితలో ఒక వేదనాత్మకత, అటువంటి కొడుకులకు ఒక ఎరుక కలిగించడం తప్ప కవి ధోరణి లో didactic అంటే ప్రవచన ధోరణి లేదు. ఈ సంపుటిలోని కవితలన్నిటిలోనూ కవి నలిగిపోయిన ఆత్మ వేదన అగుపిస్తుంది. ఎక్కువ కవితల్లో భావుకత , నిస్సహాయత కనిపిస్తుంది. 'మనిషికీ మనిషికీ మధ్య కాక/మనసులోని మాలిన్యంతో/మనిషిలోని కాఠిన్యంతో అయిన రోజు/నేను యుద్ధాన్ని ప్రేమిస్తాను"(నేను యుద్ధాన్ని ప్రేమిస్తాను కవిత). 'మనుషులు స్వజాతి ధృవాలు కదా/ వికర్షించుకుంటూనే ఉంటారు" (నాటకం కవిత నుండి). (ఈకవిత ప్రపంచీకరణ ప్రతిధ్వని కవితలు, పాటల సంకలనం 2004 నుండి).

'ఆకులు రాలే దృశ్యం/ మనోహరంగా లేదు/ సృష్టి మర్మాన్ని దాచుకున్న/మరణ దృశ్యం లా/భీతావహం/ఒక్కో ఆకు రాలినపుడల్లా /చెట్టు గుండె రక్తసిక్తం/విరాగిలా మారి/ఒంటికాలి మీద/మౌన ముద్రలో చెట్టు." (ఆకులు రాలే దృశ్యం కవిత , ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక జూలై 2004). 'చెట్లు కులే దృశ్యాన్ని కళ్ళకు కడతాడు అజంతా. అలాంటి ఆవేదనాత్మక మైన టోన్ ఈ కవితలోనూ ఉంది. 'జీవన వేదాన్ని/మౌనంగా బోధిస్తున్న/మహాయోగి/మా పెరట్లోని వేపచెట్టు' (ఆకులు రాలే దృశ్యం) అనడం లో జీవన తాత్విక ధోరణి కనిపిస్తుంది. Personification (రూపు కట్టించడం) ఒక ఫిగర్ ఆఫ్ స్పీచ్. మనిషితనాన్ని గుణాన్ని మనిషి కాని దానికి అన్వయించడాన్ని అంటారు. అలాంటిదే ఈ 'మహాయోగి' ప్రయోగం.

ప్రేమ, విషాదం, మౌనం , సముద్రం గురించిన ఎక్కువ ప్రతీకలు కనిపిస్తాయి సలీం కవిత్వం లో. 2013 లో వెలువరించిన 'విషాద వర్షం' లో ఒక సామాజిక మేధావి అగుపిస్తాడు. ఒక కవి కవిత్వాన్ని విశ్లేషించినపుడు అతని వస్తువును, శిల్పాన్ని విడదీసి చెప్పడం అసాధ్యం. ఎందుకంటే వస్తువు బట్టే రూపం, అభివ్యక్తి, ధోరణి ఉంటాయన్నది స్పష్టం. వస్తు విశ్లేషణ మాటాడటంలో రూపాన్ని , ధోరణిని పరిగణించక పోయినా కొద్దిగా చెప్పినా చాలు. కానీ శిల్పం గురించి చెప్పేటప్పుడు రెంటినీ కలిపిగానీ చెప్పలేము.

సలీం లో సముద్రం ఉంది. అతనే ఒక అక్షర సముద్రం. సముద్రాన్ని ప్రేమించని వారు ఎవ్వరూ ఉండరేమో. ప్రతి మనిషీ ఒక కదలి లాంటి వాడే. అందుకే ప్రతి భావానికి అనునిత్యం కదిలిపోతూనే ఉంటాడు.

'ఉవ్వెత్తున ఎగసి/గొప్ప శబ్దం చేస్తూ విరిగి /పడి- ప్రవహించి- అలసి/నా పాదాలదాకా ప్రాకి..../ప్రుహు....నేనే నీకు తల వొంచుతాను/నాకు నేర్పవూ..../ఆ ఓర్పునీ-పట్టుదలనీ /ఉత్సాహాన్నీ-ఔన్నత్యాన్నీ.(సముద్రం, 12/4/87) అంటూ వినమ్రంగా సముద్రమెదుట సలీం, విషాద వర్షం లో సముద్రాన్ని ఎంత తాత్వికంగా వర్ణిస్తాడో చూద్దాం. తానూ సముద్రం ఒకటేనన్న ఎరుక గలిగిన కవి తానా అక్షరాల అలలలో ఎలా ఒలికిపోతాడో చూద్దాం. ఒక నిశ్చిత దృక్పథం కలిగిన వైనం మనకు అగుపిస్తుంది.

సలీమ్ సాహిత్య సదస్సులోని దృశ్యాలు



వైస్‌ఛాన్సలర్ ఎ. రామచంద్రారెడ్డి



ఆర్. చంద్రశేఖరరెడ్డి



రామతీర్థ



జగధాత్రి



శ్రీదేవి



వినోదిని

కవిత్వ శిల్పం.. నేనూ-సముద్రం

నింగి కెగబాకినా/దివరికి నెలకు తల వొంచాల్సిందేనని/నిరంతరం గుర్తు చేస్తూ/నిలువెత్తు నినాదం లా/నా ఎదురుగా సముద్రం/ మట్టితల్లి గుండెలమీద/గువ్వలా కూచుని/ఎన్ని కువ కువలో/ పరవళ్ళు తొక్కినా/కెరటాలు కేరింతలైనా/పెను తుఫానుల /ప్రళయ భీకర గర్జనలైనా /పడిపోనని... అందుకే/దానికంత నిర్భయత్వం/అలల లేత పెదాల మీద/నురగల చిర్నవ్వుతో/నా ముందు వయ్యారపు/ నడుం వంపుల్తో /నడయాడే సముద్రం/కవ్వించే నీలి సుందరి/బిందువుల నిండా /ఉప్పటి జ్ఞాపకాల్ని/ మోసుకొస్తున్న అసముద్రం/పరుచుకున్న అద్దం లా/మార్మిక గతాల్లోకి తెర్చుకుంటూ/ నా రక్తంలోకి ప్రవహించి/ పోతేట్టే వందల సముద్రాలుగా విడిపోయి/ ఒక్కో కన్నీటి బిందువులో/మూట గట్టుకున్న ఎన్ని సింధువులో/నా శ్రామిక శరీరం మీద /కిరణాల విత్తనాలు నాటే ఎండకి /మొలకెత్తిన సముద్రాలెన్నో/ నేను సముద్రాన్ని భుజాలకెత్తుకుని /భూమధ్య రేఖ అంచులదాకా /నడిచాక/నాలోకి చూసుకుంటే/నాలోనే సముద్రం/ప్రశాంతంగా, కల్లోలంగా /కర్కశంగా, కవ్వింతగా/అలల తాకిడికి /తరిగి విరిగి/నా తనువు లుప్తమైపోయి/ప్రస్తుతం నేనే సముద్రం/సముద్రమే నేను (విషాద వర్షం నుండి)

అలనాడు తన ఔన్నత్యాన్ని తనకు నేర్పమని వినమ్రమిల్లిన కవి నేడు సముద్రాన్ని తానే అయి ఔపోసన పట్టిన అగస్త్యుడుగా మారాడు. ఇది కవితలోనూ, జీవితంలోనూ, అభివ్యక్తిలోనూ వచ్చిన వైవిధ్యం, కవిత్వ శిల్ప సాంద్రత, నైపుణ్యం. కప్పి చెప్పేది కవిత్వం అంటారు. కవితలోని ఆ మార్మికత , సూచ్య ప్రాయంగా చెప్పే ఆ సింబాలిజం లేకుంటే అది కవిత్వం అనిపించుకోదు. అలాంటి మార్మికతను, శిల్ప వైవిధ్యాన్ని సరైన నైపుణ్యం తో పోషించిన వాడే మంచి కవి.

మరణం గురించి రాయని కవి ఉండడేమో. ఈ ప్రకృతి సత్యం. ఆ సత్యాన్ని తమ తమ ధోరణులలో నుడివే వారే కవులు. 'ఏకం సత్ విప్రా (కవీనామ్) బహుదా వదంతి'. ఒకోసారి ప్రకృతికి తనలోని భావాలను అనుసంధానించి రాస్తాడు కవి. ఒకోసారి ప్రకృతిలోని భీబత్సాన్ని , అందాన్ని , విషాదాన్ని తనకు అన్వయించుకుంటాడు ఇది చెయ్యి తిరిగిన శిల్ప కారుడు శిల్పం చెక్కినట్టు కలం ఉలితో కాగితం పై బహు నేర్పుగా చెక్కగలిగే వాడు మంచి కవి.

ప్రజల నాల్కలందు మిగిలిపోయిన అద్భుత జీవన తాత్విక కవి వేమన ప్రాంగణంలోనే ఉన్నాం మనం. అలనాడే ఛాందసాలను పారద్రోలిన, ప్రశ్నించిన కవి వేమన. అలాంటి విప్లవ ధోరణి మనకి సలీం లో మాయమైపోతున్న అడవులను గురించి , మనుషులలోని మానవత్వం గురించి ప్రశ్నించినప్పుడు అగుపిస్తుంది. The poet is the conscious conscience keeper of the society అనడంలో అతిశయోక్తి లేదు.

కవి అంతర్ముఖుడైనప్పుడు అతనిలోని ఆత్మ పరిశీలనా దృష్టి కలిగినప్పుడు 'మరణ శయ్య మీద పడుకుని/ మరోసారి జీవితాన్ని దర్శించుకున్నప్పుడు/ చేసిన ఒక మంచి పనైనా/గుర్తుకు రాకపోతే /నువ్వేప్పుడో మరణించినట్లు...(మరణమంటే... కవిత). ఆత్మ విమర్శ , సంఘ విమర్శ ఈ రెండూ కవికి అత్యవసర అంశాలు. ' ఏ శిల్పం? ఏ గాంధర్వం ? ఏ వెలుగులకీ ప్రస్థానం?' అంటాడు శ్రీశ్రీ. ఒక ప్రశ్న , ఒక జవాబు , ఒక అభిశంసన, ఒక ఆకాంక్ష, ఒక మందలింపు ,ఒక భావుకత్వ విన్యాసం ఇది కవి శిల్ప సామగ్రి. బియ్యం గింజలో సముద్రాన్ని చెక్కి చూపించగలడు శిల్పి, అలాగే గుప్పెడు అక్షరాల్లో జగతిని సర్వస్వం చూపగలడు కవి. సలీం లో ఈ శిల్ప రహస్యాలు ఉన్నాయి. ఏది ఎంతవరకు ఎలా చెప్పాలో ఎరిగిన కవి సలీం. తన ఒంటరి అన్వేషణను సముద్రం ఆటుపోటులతో చీకట్లో దర్శించ గలిగిన కవి ఇలా అంటాడు 'కళ్ళు చించుకుని/దిగాంతాల్లోకి చూస్తూ/ సముద్రాన్ని ఔపోసన పట్టే/ధ్యాన ముద్రలో నేను/ఇద్దరి ఆరాటం/అందని ప్రశాంతత కోసమే' (చీకట్లో సముద్రం, విషాద వర్షం నుండి). సముద్రం లో తనని, తనలోని సముద్రాన్ని అభివ్యక్తీకరించిన కవిని ఆహా నీ శిల్పమనర్ఘం అనవచ్చును కదా. ఒకే వస్తువును తీసుకున్నా వివిధ దశల్లో విశిష్టంగా వర్ణించడం లోనే ఈ కవి నిష్ణాతత ఉంది.

కవిత్వంలో కొన్ని వర్ణనా విశేషాలని, కొన్ని భావావేశాన్ని, కొన్ని సందేశాన్ని, మరి కొన్ని మందలింపులని , మరి కొన్ని విషాద స్మృతులని, మరి కొన్ని మధుర స్మృతులనే వివిధ వర్ణాల బహు రూపాల శిల్పాలుగా రూపు దిద్దుకుంటాయి సలీం కవిత్వం లో. వస్తువు బట్టే రూపం అభివ్యక్తి కవిత నిడివి ఇవన్నీ స్పష్టమౌతాయి కవికి. ఒకే వస్తువు విపరీతమైన సాంద్రత కలిగినది అయినప్పుడు అది దీర్ఘ కవితగా రూపు దిద్దుకుంటుంది. అలాంటి దీర్ఘ కవితలు సలీం కలం నుండి ఇంకా జాలువారినట్టు లేదు.

'శరీరం ఒక నగరం ' అంటాడు డాక్టర్ కె సచ్చిదానందన్ అలా 'శరీరం ఓ యుద్ధ భూమి' అంటాడు సలీం. వస్తువు శరీరమే కానీ అభివ్యక్తిలో తేడా చూడాలి. రాజకీయ అరాచకాలను ప్రశ్నిస్తూ కలం ఝుళిపిస్తాడు, జాతీయ క్రీడను అవమానిస్తూ క్రికెట్ భూతాన్ని మోస్తున్న వారిని నిరసిస్తాడు. సలీం భావ సాంద్రతను అభివ్యక్తి శిల్పాన్ని చెప్పే కొన్ని ఉదాహరణలు:

'ఆకలేస్తోందంటే/ఎడారిలో పెట్రోల్ బావుల్లోకీ/ అమాంతం విసిరేశారు అమ్మానాన్నా'(బంధిఖన కవిత నుండి), అరబ్ శేకులకిచ్చి పెళ్లి చేసి చిన్నారులను దయాహీనంగా పంపేశారనే వెడల్పాటి దృశ్యం ఒక చిన్న వాక్యంలో ఇమిడ్చి చెప్పగలిగాడు.

'ముఖ సముద్రంలా నేను/ఎన్ని నేనులు నాలో కలిస్తే/నేనైనానో...'(ఎన్ని ముఖాలో, నుండి)

'జర్మనీ గుండెల్ని రెండుగా చీల్చి/సుప్త భుజంగంలా విశ్రమించిన గోడ/రెక్కలు విడిల్చిన ఇటుక గువ్వల సమూహమైంది/యాంత్రికంగా శ్రమించే కొడవళ్ళకు /ఆలోచించే మెదళ్లు మొలుచుకొచ్చాయి' (స్వేచ్ఛ, కవిత నుండి) అంతర్జాతీయ అవగాహనను తెలియ జేస్తుంది ఈ కవిత. అలాగే కాశ్మీరు గురించి కూడా ఒక కవిత ఉంది సలీం కవిత్వంలో." ఏయే వేళల పూసే పూవుల ఆ యా వేళల పూజించి" అని గురజాడ వారు పూర్ణమ్మను గురించి రాసినట్టు - ఏయే సందర్భాలను బట్టీ ఆయా ప్రతిస్పందనలను తన కవిత్వం లో అందిస్తాడు సలీం.

'ఒక విషాదం లోంచి మరో విషాదం లోకి ప్రయాణమేగా జీవితం'(పద్మవ్యూహం , కవిత నుండి)

'ముక్కలుగా తెగి పడుతున్న కాలం/ మనసుని జ్ఞాపకాల ఉలితో చెక్కుకుంటూ నేను'(కాలం కవితనుండి)

అడవంటే ఒకప్పుడు /నేల చెట్లుగా మారిన అన్నం ముద్ద /ఇప్పుడదే ఎగసిపడ్తున్న/నీలం రంగు కడుపు కోత/ఆమె గుండెల్లో/ఎర్రగా మొలకెత్తి దగ్ధమై పోతున్న/ఖాండవ వనాలు/నిద్రలో కొడుకుని కలగని/ఉలిక్కిపడి లేచి/చిరిగిన కప్పులోనుంచి కారే /నల్లటి ఆకాశాన్ని తాగేసి/ఎగిసిపడే కన్నీటి జలపాతమై/ఎన్నటికీ తీరని శోకమై/శ్వాసిస్తున్న శవమై...అనేక రంగుల్లో చిత్రించిన /దుఃఖ చిత్ర పటంలా ఆమె(విషాద వర్షం కవిత నుండి , ఒక చెంచు తల్లి ఆవేదన చూశాక రాసినది).

'వస్తువులన్నీ స్థానభ్రంశమై/అబ్స్ట్రాక్ట్ చిత్రం లా అలరిస్తూ ఉంటాయి/(మనవడి కోసం)

'మళ్ళీ వాడు వచ్చే రోజు కోసం పువ్వులా వికసించడానికి / నేను శిలాజపు మొగ్గ లా ముదుచుకుపోతాను'(మనవడి కోసం) ఇలా కొన్ని పద ప్రయోగ విన్యాసాలు , మంచి ప్రతీకలు సలీం కవిత్వ శిల్పానికి అలంకారాలయ్యాయి. సలీం మంచి కవి ,

ప్రతి సోమవారం

రైటర్స్ అకాడమీ

వారం వారం విపుల సాహిత్య విహారం

లేఖా సాహిత్యం





స్నేహితునికి లేఖ

ప్రియమైన ప్రాణ స్నేహితుడా!

నేను నీకు ఈ లేఖ ఎందుకు రాస్తున్నానో తెలుసా? మనం చిన్నప్పుడు ఎప్పుడో రెండేళ్ళు కలిసి చదువుకున్నాం. ఆ తర్వాత వేరైపోయాం.

అవును మా పార్వతీపురం ఐ.టి.డి.ఎ. కు మీ నాన్న పెద్ద ఆఫీసర్ గా వచ్చారు. అక్కడ గిరిజన పాఠశాలలోనే నువ్వు కూడా చేరావు. మా అందరికీ ఆశ్చర్యమే!

అంత పెద్ద ఆఫీసర్ గారి అబ్బాయి మాతో ఉండడమా? అని. నువ్వు దొరబాబు లాగా ఉండే వాడివి. మేమంతా కొండ జాతోళ్ళం. మోటుగా నల్లగా ఉండే వాళ్ళం. ఇంకా ఆ నల్లని కొండ చాయ్ తాగి తాగి మా పెదవులూ, పళ్ళూ కూడా నల్లగా ఉండేవి. ;నీతో మాట్లాడాలి అంటే మాకు జంకుగా ఉండేది. కానీ నువ్వు మాత్రం మా అందరితో కలిసిపోయి చనువుగా ఉండేవాడివి. మనిద్దరం స్నేహితులుగా ఒక ఏడాది గడిపాం. తరువాత నేనే ఒకరోజు నిన్ను అడిగాను. మనం నేస్తం కడదామా? అని. నీకు అర్థం కాలేదు.

మా సవరలతో నేస్తం కట్టడమంటే దానికో పద్ధతి ఉంది. అది నీకు వివ రంగా చెప్పగానే వెంటనే మరో ఆలోచన లేకుండా నువ్వు అంగీకరించావు.;

ఒక మంచి రోజు చూసి నేను కుండెడు తేనె, అరటి పండ్ల గెల, పసుపు కొమ్ములు, నాలుగు కొండ చీపుళ్ళు, మండిగ నిండా జొన్నలు, అల్లం, పొగాకు తీసుకుని నేస్తం కట్టడానికై ;మీ ఇంటికి వచ్చాను. నువ్వు నన్ను ఆదరించి కుర్చీలో కూర్చోబెట్టావు.

నువ్వు ఆ కానుకలను అందుకుని ప్రతిగా ఒక ఎరుపు రంగు తలపాగనూ, రెండు ఫలాలనూ, తవ్వెడు బియ్యం, పసుపు కొమ్మూ, అల్లం ముక్క, పానకం, రెండు పొగాకు చుట్టలూ నాకు అందించావు. తరువాత చీపురుపుల్లలు తీసుకుని ;గడీ ఇషాన్, గడీసం అని మూడుసార్లు అనుకుని చీపురు పుల్లలు ఒకరి చేతినుండి మరొకరు మార్చుకుని రెండేసి ముక్కలు చేసి పార వేశాం. సవర భాషలోని ;ఆ మాటలకు అర్థం "నాస్నేహితుడా! నీ స్నేహితుడను."

చీపురు పుల్లలు విరిచి పారెయ్యడం ప్రమాణం చేయడంగా భావిస్తారు.;

ఆ విధంగా మనమిద్దరం నేస్తం కట్టడం వలన నీవు మా సవర భాష నేర్చుకుందికీ, మా సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకుందికీ అవకాశం ఏర్పడింది. ఒక ఏడాది పాటు ఇద్దరం ఒకే కంచం ఒకే మంచం గా తిరిగాం. ఈ ఏడాదిలో సవర భాష నేర్చుకోవడం ఎట్లా ఉన్నా ;మా సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకునే ప్రయత్నాలు బాగా చేసావు.

మా కొండదేవతల జాతరలు , సిరిమాను అధిరోహించడాలూ, తుడుము, మోరి, డోలు, కిరిడి, దప్పు, బాకా, జోడు కొమ్ములు, సన్నాయి, ; కొమ్ము బూర, పిన్నలగ్రర, మొదలగు వాయిద్యాలతో ఊరేగింపు వెళుతూ ఉంటే వెనుక ఘటాలు తలకెత్తుకున్న నాయిరాళ్ళ నడకలతో వెన్నంటి వచ్చేపేరంటాళ్ళకు పూనకం వచ్చి ఊగిపోతూ ఏదేదో మాట్లాడేస్తూ ఉంటే... ఉత్సుకతతో మెరిసే కళ్ళతో నువ్వు చూస్తూంటే నేను నిన్నూ, నీ కళ్ళలోని మెరుపునూ చూసేవాడిని

నేస్తమా! గుర్తుందా? జాతరలో మనిద్దరం కలిసి పచ్చబొట్లు పొడిపించు కున్నాము. నీ పేరు నా చేతిపైన నా పేరు నీ చేతిపైన. ఇద్దరం చేతులు పక్క పక్కన పెట్టుకుని చూస్తూ ఉంటే కళ్ళలో నీళ్ళు పెదవులపై నవ్వుల వెన్నెలలు.

మిత్రమా! చెరువు గట్టు పై షికారు వెళ్ళినపుడు నీకు తినడానికి ఒకటి ఇచ్చాను. ఏమిటంటావా? అభ్యాసవాదిక అదేనయ్యా! లేత జొన్న కంకులు సన్నని సెగమీద కాల్చి బెల్లంతో కలిపి తినడమే! ఆకలిగా ఉండేమో నీకు భలే నచ్చింది కదా!

ఎన్నని గుర్తు చేయను మిత్రమా! ఒకరోజు పిడుగులాంటి వార్త! మీ నాన్న గారికి ట్రాన్ఫర్ అయిందని.నువ్వు వెళ్ళిపోతున్నావంటే నా మనసు ఎంత రోదించిందో మా పెరటిలోని చింతచెట్టుకీ, చెట్టుకి కట్టిన బకరికే తెలుసు.

నువ్వు వెళ్ళి పోయాక చాలా రోజులు పిచ్చోడి లా తిరిగాను. స్నేహం కూడా ఒక బంధమే! మైత్రీ బంధం.

నీకు తెలుసు కదా మా ఇంటి పరిస్థితి. అమ్మా, అయ్యా కూలిపనికి పొలానికో రాళ్ళు కొట్టడానికి క్వారీకో పోతారు. ఊళ్ళో ఉన్న పదో తరగతి వరకే తప్ప పై చదువు మాట ఎత్తితే అమ్మా అయ్యా ఏడుస్తారు.

ఇంకేం చేస్తాం?

అందుకే రోజూ మన జట్టుగాళ్ళందరం వ్యాయామశాల కమ్ముల షెడ్‌లో ప్రాక్టీస్ చేసేవాళ్ళం కదా! అంతేకాక రోజూ కొండలెక్కి, దిగి లోయలం బడి నడుస్తూ దేహాన్ని ధృఢంగా ఉంచుకోగలిగాం. అందువలన మిలటరీ సెలక్షన్స్ లో ఎక్కువ మంది ఎంపికయ్యారు. మిగిలిన వారు కూడా మళ్ళీ సంవత్సరం నెగ్గేస్తారు.

చుట్టు పక్కల తండాల్లో గల అమ్మాయిలు "వీరపుత్రుని వరింతుమయ్యా! వీరపత్నిగ గర్వింతుమయ్యా!" అని పాడుకుంటూ మన ఊరి అబ్బాయిలనే మనువాడాలని ఉత్సాహపడతారు తెలుసా? పండుగలలోనూ, పెళ్ళి వేడుకల్లోనూ థింసా నాట్యం తప్పనిసరిగా చేస్తారు.

మిత్రమా! గుర్తుందా? సాయంత్రం పూట అందరం అరుబయలు జాగాలో చేరి ఒక గంట సేపు నాట్యం చేసేవారం. ఆ పాట గుర్తుందా?

"హోరి హోరి మోరోలో లారిలోహిరిలోరి ఝూలోయ్ ఝుంగాదోలి
మట్టి తిటి పొదం పాదోర్ చిట్టా కొంది నెలాటీ బీజంత దుఃఖ దెలమొత్తా"

దీని అర్థం విత్తనంలో దేవుడు ఉండి మనకు సుఖదుఃఖాలు కలుగచేస్తాడని. ఎంత అద్భుతమైన భావన!

నేస్తమా! నా ఆకాంక్ష నీకు విన్నవించుకుంటున్నాను ఆలోచించు. ఏడాదికో రోజు పుష్పగుచ్చం తో నివాళి కాదు నేను కోరేది. నిత్యం మీ తలపులలో మేముండాలి. ఎపుడో వచ్చే యుద్ధం కోసం జవానులపై ఇంత ఖర్చా??

అని హేళన చేసే అజ్ఞానులున్న దేశమిది. మాకిక్కడ రోజూ యుద్ధమేనని తెలియపరచు. దేశాన్ని ధృఢంగా ఉంచేందుకు తుప్పు పట్టకుండా యుద్ధపరికరాల్ని, దేహాన్ని ధృఢంగా ఉంచేందుకు వ్యాయామాలు విన్యాసాలు అనవరతం చేస్తూనే ఉంటాం. ఎర్రటి ఎండల్లో ఇసుక ఎడారుల్లో పహారా కాస్తున్నాం దేశంకోసం గడ్డ కట్టించే చలిలో హిమశిఖరాలలో రేయీ పగలూ తేడా తెలియక తుపాకీ గురిపై పెట్టిన చేయిని దించం. దేశప్రజలు కోసం ఏ శిఖరాలు విరిగిపడినా వాటికింద మేమే! కంటినిండా నిద్రించి ఎన్నాళ్ళైందో? అమ్మ చేతి ముద్ద తిని ఎన్నేళ్ళయిందో?? శత్రువు విజృంభిస్తాడనే ఊహకే ఆకలిదప్పులు దరిచేరవు. నా దేశంకోసం నా ప్రజలందరి రక్షణ కోసం ఈ జవాను దుస్తులతో చేసిన ప్రతిన మా చెవుల్లో మార్మోగుతూనే ఉంది. మావి కష్టాలని భయపడవద్దు. జాలి చూపవద్దు.

జై భారత్! నినాదాలతో దిమ్మే మా నెత్తుటి సువాసనలు దేశమంతా ఆఘ్రాణించాలి.

నువ్వు కూడా కలెక్టర్ అయ్యే ఉంటావు. దేశాన్ని శత్రువులు నుండి మేము కాపాడుతూంటే దేశంలోని ధనమూ, మేధాసంపత్తి విదేశాలకు పోతోంది. నీలాంటి చదువుకున్న వారే వారికి అవగాహన కల్పించగలరు.

ఆఖరుగా ఈ లేఖ రాయడం నిన్ను ఒకటి అడగాలని. మన ఊరి చుట్టూ ఉన్న కొండలలో మైకా గనులు న్నాయని త్రవ్వేస్తున్నారు. కొండలే లేకుంటే మా కొండజాతులు అంతరించిపోవా?? మేమేం చేసాము?? ప్రశాంతమైన జీవనం కోరుకున్నాము. ఆ త్రవ్వకాలలో ఎంతో మంది మావాళ్ళు గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. ఒక ఆఫీసరుగా నీకు చేతనైనది చేయి. మా కోసం మాట్లాడే ఒక గొంతు ఉందని ప్రపంచానికి తెలియనీ!

మిత్రమా! నేను విధినిర్వహణలో ఉండగా తీసిన ఫోటో పంపిస్తున్నాను. పోల్చుకోలేవనుకో! అయినా మా ఊరి అబ్బాయిలు అందరినీ అందులో చూసుకో!

డ్యూటీ లేనప్పుడు

మీలాంటి స్నేహితులకు లేఖలు రాసుకుంటూ సమయం గడుపుతాం.

ఉంటాను మిత్రమా!

నువ్వు కూడా అన్ని వివరాలతో పెద్ద లేఖ రాయి.

శ్రీలక్ష్మి చివుకుల
9441957325

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 26-2-2018

వారియర్ తరహాలో అనుపమ

ఏ ముహూర్తంలో దర్శకుడు ఒమర్ లుల్లుకి ప్రియా వారియర్ తో కన్ను గీటించాలి అనే ఐడియా వచ్చిందో కానీ ఒక్క వీడియో దెబ్బకి ఆన్ లైన్ స్టార్ అయిపోయిన ప్రియా ప్రకాష్ వారియర్ ఫీవర్ సెలెబ్రిటీలకు కూడా అంటుకుంటోంది. టాలీవుడ్ లో బాగానే అవకాశాలు కొట్టేస్తున్న కేరళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ అచ్చం ప్రియా వారియర్ తరహాలో ఒక కన్ను పూర్తిగా మూసేసి రెండో కన్నుతో కవ్విస్తూ రెండు చేతుల్లోని రెండు వేళ్ళను విజయానికి గుర్తులుగా చూపిస్తూ వెరైటీగా ఇచ్చిన స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అనుపమ కావాలని ఇలా చేసిందా లేక అనుకోకుండా అలాంటి ఫోటోనే తనకు తీసుకోవాలి అనిపించిందా అనుపమ బయట పెట్టలేదు. ఇప్పుడు ఈ ఫోటో చూసాక అనుపమ మీద కామెంట్స్ వర్షం కురుస్తోంది. కొందరు భలే ఉందే అంటుంటే మరికొందరు మాత్రం ప్రియా మేజిక్ చేయలేకపోయావ్ అంటూ నెగటివ్ ఫీడ్ బ్యాక్ కూడా ఇచ్చారు. అదలా ఉంచితే ప్రియా వారియర్ ప్రభావం ఏ రేంజ్ లో ఉందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు.




అందమైన కథ ముగిసింది

ఈ ఆదివారం లేచినంతనే కోట్లాది మందికి ఎలాంటి షాక్ తగిలిందో.. చిత్రపరిశ్రమకు అంతకు మించిన షాక్ కు గురైంది. అతిలోక సుందరి శ్రీదేవి మరణవార్త జీర్ణించుకోలేనిదిగా మారింది. లాగి పెట్టి కొడితే ఎలాంటి నొప్పి కలుగుతుందో.. శ్రీదేవి మరణవార్త అంతకు రెట్టింపు నొప్పికి గురి చేస్తోంది. నమ్మలేనట్లుగా మారిన ఆమె మరణవార్తను.. కళ్లు నులుముకొని మరీ నిజ్జంగానా అంటూ అడిగేస్తున్న పరిస్థితి. శ్రీదేవి మరణవార్తకు సినీ ప్రముఖులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ బాధను సోషల్ మీడియాలో వెళ్లగక్కుతున్నారు.



వచ్చింది..వెళ్లిపోయింది : ఎన్టీఆర్

శ్రీదేవిని విపరీతంగా అభిమానించి.. ఆరాధించే టాలీవుడ్ అగ్రనటుల్లో ఒకరైన ఎన్టీఆర్ రియాక్ట్ అయ్యారు. అతిలోక సుందరిపై తన అభిమానాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించే ఎన్టీఆర్.. శ్రీదేవి మరణంపై రియాక్ట్ అయ్యారు. శ్రీదేవితో కలిసి నటించేందుకు తానెప్పుడూ సిద్ధమని చెప్పే ఎన్టీఆర్ అతిలోక సుందరి మరణంపై ట్వీట్ చేశారు. "తాను ఏ స్వర్గం నుంచి వచ్చిందో అక్కడికే వెళ్లిపోయిందన్నారు. ఆమె వచ్చింది.. ఆమె చూసింది.. ఆమె ఆక్రమించింది". అంటూ ట్వీట్ చేసిన ఎన్టీఆర్.. ఆమె స్థానాన్ని మరెవరూ భర్తీ చేయలేరని.. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.



నిజంగానే అతిలోక సుందరే : రాఘవేంద్రరావు

దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం సంచలనంగా మారిన ఆమె పేరు.. ఇప్పటికీ ఆ పేరు తన ఛరిష్మాను కోల్పోకుండా ఉండటం అతిలోక సుందరికి మాత్రమే తగ్గుతుంది. యవ్వనంలో ఉన్నప్పుడు అందంగా ఉండటం ఎవరికైనా సాధ్యమే. అతిలోక సుందరిగా అందరికి సుపరిచితురాలైన ఆమె.. నిజంగానే అతిలోక సుందరి. మన శ్రీదేవి అసలుసిసలు అతిలోక సుందరే అనిపించక మానదు. దేవుడు విశ్రాంతి తీసుకునే వేళ.. భూమ్మీదకు అందమంటే ఎలా ఉంటుందో పరిచయం చేసేందుకు పంపించి ఉంటాడు. తాను నిద్ర లేచిన వెంటనే.. తన అందాన్ని వెనక్కి పిలిచేసి ఉంటాడు.




అద్భుత నటి : హేమా మాలిని

హేమా మాలిని శ్రీదేవి మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీజేపీ ఎంపీ, ప్రముఖ బాలీవుడ్ నటి హేమా మాలిని అన్నారు. అద్భుత నటి, మంచి వ్యక్తిని కోల్పోవడం ఊహించుకోలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఆమె లేని లోటును ఎవరూ తీర్చలేరని చెప్పారు. శ్రీదేవి ఇక లేదంటే నమ్మలేకపోతున్నామని సినీ నిర్మాత మధూర్ భండార్కర్ అన్నారు. ఆమె మరణంతో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైందని చెప్పారు. ఇది చాలా చాలా విచారకరమైన రోజని అన్నారు.



దేవుడ్ని ద్వేషిస్తున్నా : వర్మ

మరణించినందుకు శ్రీదేవిని ద్వేషిస్తున్నా అంటూ మొదలెట్టిన వర్మ.. చివర్లో మాత్రం ఆమెను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా.. ఆరాధిస్తూనే ఉంటానంటూ ముగించారు. కరిగే కాలంతో పాటు ప్రతి విషయం మీదా అభిప్రాయాలు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయని నమ్మే వర్మ విషయంలో తన యూత్ నుంచి ఇప్పటివరకూ ఆయనలో మార్పులేనిది ఏమైనా ఉందంటే అది శ్రీదేవి మీద ఉన్న అరాధనేనని చెప్పాలి. ఒక సినీ ప్రముఖురాలిని.. ఒక సినీ ప్రముఖుడు విపరీతంగా ఆరాధించటమే కాదు.. ఆమె అంటే తనకున్న ఇష్టాన్ని ఓపెన్ గా చెబుతూ.. కపూర్ ఫ్యామిలీ అసౌకర్యానికి గురయ్యేలా చేశారన్న మాట కూడా ఉంది.



గొప్ప ఆర్టిస్ట్ : టి. సుబ్బరామిరెడ్డి

శ్రీదేవి చాలా గొప్ప ఆర్టిస్ట్ అని సుబ్బరామిరెడ్డి కొనియాడారు.గత 40 ఏళ్ల కాలం నుంచి ఆమె నవ్వుతూనే కనిపిస్తున్నారని ఆయన అన్నారు. ఒకేలా ఉండగలగడం ఆమె గొప్పతనం అని ఆయన వివరించారు. చెన్నైలో ఇప్పటికి చెన్నైలో ఇప్పటికి తనతో శ్రీదేవి ఈ మధ్యనే చివరగా మాట్లాడారని సుబ్బిరామిరెడ్డి గుర్తు చేసుకున్నారు. శ్రీదేవి అప్పట్లో చెన్నైలో ఉండేవారు. ఆ సమయంలో ఆమె కొన్ని ఆస్తులని సంపాదించారు. అవి ఇప్పటికి అలాగే ఉన్నాయి. వాటి గురించి శ్రీదేవి తనతో ఈ మధ్యనే మాట్లాడారని సుబ్బిరామిరెడ్డి అన్నారు. ఆ ఆస్తులని తన పిల్లలకు అందించాలని, ఆ విషయంలో సాయం చేయమని తనని కోరినట్లు సుబ్బిరామిరెడ్డి తెలిపారు.



ఆమెను చూస్తూ పెరిగా : సచిన్

శ్రీదేవి మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నానని దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వ్యాఖ్యానించారు. ఆమెను వెండితెరపై చూస్తూ పెరిగామని, ఆమె డాన్స్, పలికించే హావభావాలు అలా చూస్తూ ఉండిపోయేవాళ్ళమని అన్నారు. మిస్టర్ఇండియా చిత్రంలో ఆమె చేసిన డ్యాన్స్ మూమెంట్స్ అమోఘమని కొనియాడారు. ఆమె సినిమా విడుదలైందంటే ఎంతో పండగ వాతావర్ణముండేదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఆమె లేరంటే నమ్మలేపోతున్నామని చెప్పారు. సినీవినీలాకాశంలో ఒక అద్భుతమైన ధృవతార నింగికెగిసిందని వాపోయారు. ఆమె కుటుంబసభ్యులకు సచిన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

బ్రాండిక్స్ 29వ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



వృద్ధురాలు కు కళ్ళజోడు పెడుతున్న బ్రాండిక్స్ ఇండియన్ ఫాట్నర్ దొరస్వామి

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్ : మండల కేంద్రంలో అచ్యుతాపురం బ్రాండెక్స్ వారి అధ్యర్యంలో 29వ కంటి వైద్య శిబిరం ఆదివారం ప్రశాంతి పాలిటెక్నికల్ కళాశాలలో జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామీణ జిల్లాల వివిధ ప్రాంతాల నుండి వృద్ధులు, యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియన్ పార్ట్నర్ దొరైస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్ వారి సేవ కార్యక్రమంలో భాగంలో ప్రజలకు వెలుగు చూసే విధంగా ఈ కార్యక్రమాలు బ్రాండిక్స్ ద్వారా అందజేస్తున్నా మన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి జీవితాల్లో ఆనందంగా ఉండాలని తెలిపారు. కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి నుండి పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత 200 కళ్లజోళ్లు అందించారు. గతవారం మిగిలిపోయిన 300 మందికి కంటి పరీక్షలు జరిపి, కంటి సమస్యలు ఉన్న వారిని కాకినాడకు తరలించారు అవసరమైన వారిని కాకినాడ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

హీరోలను ఇబ్బందిపెడుతోన్న సాయిపల్లవి



ఏదైనా ఆడియో వేడుక జరిగితే హీరోయిన్ మిస్సవడం కామనే కానీ.. హీరో మాత్రం మిస్సవడు. కానీ నిన్న జరిగిన 'కణం' ఆడియో వేడుకలో హీరో నాగశౌర్య కనిపించలేదు. అతడిని పిలవలేదా.. లేక శౌర్యకే వీలు కాక రాలేదా అన్నది తెలియడం లేదు. కొన్ని రోజుల కిందటే విడుదలైన తన సినిమా 'ఛలో'ను శౌర్య ఎంత బాగా ప్రమోట్ చేసుకున్నాడో తెలిసిందే. కానీ 'కణం' విషయంలో మాత్రం అతడికి ఏమీ పట్టట్లేదు. అసలు ముందు నుంచి అతను ఎక్కడా ఈ సినిమా గురించి ప్రస్తావించట్లేదు. 'ఛలో' ప్రమోషన్ల టైంలో కూడా ఈ సినిమా ఊసే ఎత్తలేదు. ఇక్కడ 'ఛలో' ప్రమోషన్లలో భాగంగా ఒక టీవీ ఛానెల్ కార్యక్రమంలో జరిగిన పరిణామం గురించి మాట్లాడుకోవాలి. ఆ కార్యక్రమంలో ఒక గేమ్ ఆడాడు శౌర్య. అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకపోతే కాకరకాయ తినాల్సి ఉంటుంది. అందులో ప్రశ్నలన్నీ ఇబ్బందికరంగానే ఉంటాయి. అందులో భాగంగా యాంకర్.. "మీ కెరీర్లో మోస్ట్ ఇరిటేటింగ్ కోస్టార్ ఎవరు" అని అడిగింది. మామూలుగా అయితే ఈ ప్రశ్నను శౌర్య దాటవేయాలి. కానీ అతను మాత్రం సాయిపల్లవి అంటూ ఠపీమని బదులిచ్చేశాడు. ఇలా ఒక కథానాయిక గురించి ఒక కథానాయకుడు టీవీ కార్యక్రమంలో చెప్పడం ఆశ్చర్యం కలిగించే విషయమే. దీన్ని బట్టి సాయిపల్లవి 'కణం' షూటింగ్ సందర్భంగా శౌర్యను బాగానే ఇబ్బంది పెట్టిందన్న విషయం స్పష్టమవుతోంది.


విడుదలకు సిద్ధమైన ఏ మంత్రం వేసావే

విజయ్ దేవరకొండ కొత్త సినిమాలేవీ ఇంకా విడుదలకు ముస్తాబవ్వలేదు కదా.. ఇంకో రెండు వారాల్లో విడుదలయ్యే అతడి సినిమా ఏంటి అని ఆశ్చర్యపోతున్నారా..? విజయ్ ఇప్పుడు చేస్తున్న సినిమాలేవీ రెడీగా లేవు కానీ.. ఎప్పుడో చేసిన సినిమా మాత్రం విడుదలకు ముస్తాబైపోయింది. రెండు మూడేళ్ల కిందటే విజయ్ 'ఏ మంత్రం వేసావె' అనే సినిమా ఒకటి మొదలుపెట్టాడు. ఈ సినిమా మొదలయ్యే సమయానికి విజయ్ కు పెద్దగా గుర్తింపేమీ లేదు. 'ఎవడే సుబ్రమణ్యం' తర్వాత అతను మొదలుపెట్టిన సినిమా ఇది. ఐతే అనివార్య కారణాల వల్ల అది మధ్యలో ఆగింది. షూటింగ్ ఆలస్యంగా పూర్తయింది. 'పెళ్ళి చూపులు'.. 'అర్జున్ రెడ్డి' సినిమాలతో విజయ్ క్రేజ్ పతాక స్థాయికి చేరిన నేపథ్యంలో దాన్ని క్యాష్ చేసుకునే ప్రయత్నంలో పడింది 'ఏ మంత్రం వేసావె' చిత్ర బృందం. 'గోలీసోడా' ప్రొడక్షన్స్ బేనర్లో తెరకెక్కిన ఈ చిత్రాన్ని శ్రీధర్ మర్రి అనే కొత్త దర్శకుడు రూపొందించాడు. ఈ చిత్రంలో విజయ్ సరసన శివానీ సింగ్ అనే కొత్తమ్మాయి నటించింది. ఈ చిత్రాన్ని మార్చి 9న ప్రేక్షకుల ముందుకు తేవాలని నిర్ణయించారు. మార్చి 2న మొదలయ్యే చిత్ర పరిశ్రమ సమ్మె త్వరగా ముగిసిపోతే 9న ఈ చిత్రం విడుదలవుతుంది. లేదంటే తర్వాత ఎప్పుడు కుదిరితే అప్పుడు సినిమాను రిలీజ్ చేస్తారు. ఈ చిత్ర పోస్టర్లలో విజయ్ లుక్ చూస్తే ఇది ఇప్పటి సినిమా కాదన్న విషయం స్పష్టంగా తెలిసిపోతోంది. మరి ఈ సినిమా విజయ్ క్రేజుని ఏమేరకు ఉపయోగించుకుంటుందో చూడాలి.



మత్తెక్కిస్తున్న బ్రూనా అబ్దుల్లా

బాలీవుడ్ భామలకు సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ తమ అందాలు పరచుకోవడానికి దర్శకనిర్మాతలను ఆకట్టుకోవడానికి మంచి వేదికగా మారుతోంది. ఒక పక్క అభిమానులను ఉచితంగా అలరిస్తూనే మరోపక్క అవకాశాల కోసం గేలం వేయడానికి ఇది చక్కగా ఉపయోగపడుతోంది. ఇన్ స్టాగ్రామ్ – ట్విట్టర్ – ఫేస్ బుక్ సాక్షిగా హీరొయిన్లు చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. బ్రెజీలియన్ బ్యూటీ బ్రూనా అబ్దుల్లా కూడా అదే దారిలో ఉంది. పదకొండేళ్ళ క్రితం కాష్ సినిమా ద్వారా తెరకు పరిచయమైన ఈ హాట్ బ్యూటీ ఆ మధ్య అజిత్ తో బిల్లా 2 చేసింది కాని దానితో సహా కెరీర్ లో నటించిన సినిమాలన్నీ దాదాపు డిజాస్టర్లు కావడంతో మోడలింగ్ లోనే స్థిరపడిపోయింది. కొంత కాలం రియాలిటీ షోకు యాంకరింగ్ చేసిన బ్రూనా మళ్ళి బాలీవుడ్ ఛాన్సుల కోసం వల వేసే పనిలో పడింది. మీరు చూస్తున్న పిక్ స్వయంగా తను షేర్ చేసుకున్నదే. ఒంటి పై ఒక చిన్న జీన్స్ నిక్కర్ తప్ప ఇంకే ఆచ్చాదన లేకుండా ముప్పాతిక నగ్నంగా బ్రూనా ఇచ్చిన ఈ స్టిల్ చూస్తుంటే ఎంతవాడు కాని అనే పాట గుర్తుకు రాక మానదు. మోకాళ్ళపై వయ్యారంగా కూర్చుని వక్ష భాగాన్ని చేతులతో పూర్తి కప్పేసి తమకంతో కళ్ళు మూసుకుని యోగా అసనంతో బ్రూనా ఇచ్చిన ఫోజుకు రసిక రాజులు వారేవా అంటున్నారు. ఇదేదో సినిమాకు సంబంధించింది కాదు. వ్యక్తిగతంగా తన ఎకౌంటు లో షేర్ చేసుకున్న బ్రూనా తనను వాడుకోకపోవడంలో మీదే తప్పని చెప్పక చెప్పినట్టే.



హిట్టే.. కానీ కలెక్షన్స్ డల్...

టాలీవుడ్లో చాలామంది స్టార్ హీరోలకు అమెరికాలో మిలియన్ డాలర్ కల చాలా ఆలస్యంగా నెరవేరింది. ఇంకా ఆ కల తీరకుండా ఉండిపోయిన స్టార్లు కూడా ఉన్నారు. అలాంటిది యువ కథానాయకుడు వరుణ్ వరుసగా రెండో సినిమాతో మిలియన్ డాలర్ క్లబ్బును అందుకున్నాడు. గత ఏడాది 'ఫిదా' సినిమా అతడికి తొలి మిలియన్ డాలర్ సినిమా అయింది. ఆ సినిమా ఆ మార్కునే కాదు.. ఏకంగా 2 మిలియన్ క్లబ్బును కూడా అందుకుంది. ఈ సక్సెస్ స్ట్రీక్ ను కంటిన్యూ చేస్తూ ఇప్పుడు వరుణ్ కొత్త సినిమా 'తొలి ప్రేమ' సైతం మిలియన్ డాలర్ల మార్కును దాటింది. వరుసగా రెండు సినిమాలతో మిలియన్ మార్కును అందుకోవడం గొప్ప విషయమే కానీ.. 'ఫిదా' స్థాయిలోనే 'తొలి ప్రేమ' కూడా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ ఇది మిలియన్ మార్కుకే కష్టపడిపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే. 'ఫిదా'కు ఉన్న ఆల్మోస్ట్ అన్ని అడ్వాంటేజీలు 'తొలి ప్రేమ'కు కూడా ఉన్నాయి. దాని లాగే ఇదీ లవ్ స్టోరీనే. అందులో మాదిరే ఇందులోనూ ఫన్ ఉంది. దానికి దీనికి ఫస్టాఫే ప్రధాన ఆకర్షణ. రెండో అర్ధం రెండిట్లోనూ బలహీనమే. ఐతే 'ఫిదా' అంచనాల్ని మించిపోయి వసూళ్ల వర్షం కురిపిస్తూ 2 మిలియన్ మార్కును అందుకుంటే.. 'తొలి ప్రేమ' మాత్రం కష్టం మీద రెండు వారాలకు గానీ మిలియన్ క్లబ్బులో చేరలేదు. ఐతే వ్యక్తిగతంగా చూస్తే వరుణ్ కు 'ఫిదా' కంటే 'తొలి ప్రేమ'నే ఎక్కువ పేరు తెచ్చింది. అతడి మార్కెట్ ను పెంచింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL** andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

గునుపూడి పిహెచ్‌సిలో మందులు సిద్ధం

నాతవరం, న్యూస్‌లీడర్:
గునుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయిలో మందులు చేరినట్టు డాక్టర్ సుధారాణి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. పాముకాటుకు, కుక్కకాటుకు కూడా మందులు విశాఖపట్నం సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి వచ్చినట్లు చెప్పారు. గతంలో కొన్ని మందులు లేక రోగులు తాత్కాలికంగా ఇబ్బందులు పడేవారన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు.

శ్రీనివాసుడి కళ్యాణానికి వేళాయె..

వడ్డాది వెంకన్న కళ్యాణోత్సవాలు


శ్రీదేవి, భూదేవి సహిత స్వామి వారి మూల విరాట్

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని వద్దాది గిరిజాంబగిరిపై వెలసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 145వ వార్షిక కళ్యాణోత్సవాలు ఈనెల 25 వతేదీ ఆదివారం రాత్రినుండి ప్రారంభం కానున్నాయి. వారం రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఈ మేరకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి స్వామి వారి దొంగపెళ్లి (అంకురార్పణ) తో ఉత్సవాలు ప్రారంభమయి, మార్చి 3వతేదీ శనివారం పుష్పాంజలి సేవతో ముగుస్తాయి. సోమవారం ఏకాదశి పూజలు, శ్రీవారి కళ్యాణం, తిరువీది ఉత్సవం, మంగళ,బుధ, గురు వారాలలో హోమాదికములు,వేదపఠనం,సదస్యం, శుక్రవారం స్వామివారికి పూర్ణాహుతి, నాగవల్లి, తిరువీది ఉత్సవం, చక్రవారి స్నానం, (వసంతోత్సవం) నిర్వహిస్తారు. ప్రతిరోజు ప్రత్యేక పూజాధికాలు ఉత్సవాలులో భాగంగా నిర్వహిస్తారు.

ఆలయ చరిత్ర......

ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వద్దాది గిరిజాంబ గిరిపై వెలసియున్న శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ ఆలయానికి 146 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉంది.146 ఏళ్ల క్రితం శ్రీనారాయణ భజ్ అనే యోగి దేశ సంచార నిమిత్తం ఇక్కడికి వచ్చి వద్దాది గ్రామానికి దక్షిణ దిశగా ఉన్న కొండపై వెంకటేశ్వర స్వామి నెలకొల్పబడతాడని, అది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుందని చెప్పి దేశ సంచార నిమిత్తం వెళ్లిపోయారు. యోగి వెళ్లిన మరుసటి సంవత్సరమే వద్దాదికి ఉత్తర దిశగా ఉన్న విజయరామరాజు పేట గ్రామంలోని కాళ్ల వంశస్తులు బావిని తవ్వుతుండగా 10 అడుగుల లోతులో శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవిల విగ్రహాలు బయటపడ్డాయి.ఆ విషయాన్ని అప్పటి వద్దాది గ్రామ పెద్ద దొండా భగవంతులయ్యదొరకు చెప్పడంతో విగ్రహాలను గిరిజాంబగిరికి తరలించి, ఆగమ శాస్త్ర పండితులను రప్పించి, వ్రాణయంక్తంగా దేవాలయ నిర్మాణం చేసి, విగ్రహ ప్రతిష్ఠ చేయించారు.


ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కన్నబాబు

నాటి నుండి నేటి వరకు 145 ఏళ్లుగా స్వామి వారి కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు.దేవాలయ నిర్వహణకు 60 ఎకరాల సాగు భూమిని విరాళంగా ఇచ్చారు.1970 వ సంవత్సరంలో ఈ ఆలయం ప్రభుత్వ దేవాదాయశాఖ ఆదీనంలోకి వెళ్లింది. ఈ స్థలానికి మహాభారత కాలం నాటి ఘటనలతో సంబంధం ఉన్నట్లుగా శ్రీ సింహాచలం నృశింహస్వామి వారి దేవస్థానం ప్రచురణల ద్వారా తెలుస్తుంది.అజ్ఞాత వాసంలో ఉండగా పాండవులు ఇక్కడి గిరిజాంబగిరిని ఆనుకుని ఉన్న చెరువులో స్నానమాచరించి, సంధ్యావందనం చేసుకొనేవారు. అందుకనే ఈ చెరువుని నేటికీ పాండవుల చెరువుగా పిలుస్తున్నారు. ధర్మమూర్తులైన పాండవులు సంచరించిన ప్రాంతం కనుకనే ఈ పరిసర గ్రామాలన్నీ పాడిపంటలతో సస్యశ్యామలంగా తులతూగుతున్నాయని భక్తుల విశ్వాసం.విరాట రాజు వద్దాది కేంద్రంగా చేసుకుని పాలన చేసినట్లు పూర్వీకులు చెబుతుంటారు.అందుకే గిరిజాంబగిరి చుట్టూ పెద్ద కందకం కనిపిస్తుంది. శశిరేఖ పరిణయం ఇక్కడే జరిగిందని, అందుకే వర్షాలు పడినపుడు బంగారు మాడలు వెంకటేశ్వర కొండ చుట్టు పక్కల ప్రజలకు నేటికి దొరుకుతున్నాయని భక్తుల నమ్మకం.విరాట రాజు బావమరిది సింహబలుడు నివాసం ఉండే ప్రాంతం కాబట్టే వద్దాది జంక్షన్, పరిసర ప్రాం తాలు సింహాబలుని మెట్టగా ప్రసిద్ధి చెందాయని పూర్వీకులు చెబుతున్నారు. భీ ముడు సింహా బలుడుని వధించింది ఈ మెట్టపైనే నని అంటారు. ఈ విషయాలన్నీ స్కంధపు రాణంలో, సింహాచలం నృశింహస్వామి ప్రచర ణలలోను తెలియ జేయబడి ఉన్నాయని గ్రామపెద్దలు చెబు తారు.

ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు..

ఈ ఏడాది కళ్యాణోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు, కార్యనిర్వహణాధికారి ఎస్.వాసుదేవ రావులు సంయుక్తంగా తెలిపారు .వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసామని, కొండ వద్ద తాగునీరు,ప్రసాద వితరణ, వైద్య సదు పాయం, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్స వాలు జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది ఉత్సవాల కు కొండపైకి వేసిన సీసీ రోడ్డు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అన్నదానం: శ్రీవారిని దర్శించుకునే భక్తులుకు శ్రీ వెంకటేశ్వర సేవాసమితి అద్వర్యంలో కొండపైన, మెట్ల దిగువన (రెండు చోట్లా) మూడు పూటలా అన్నదానం, అల్పాహారం ఏర్పాటు చేసారు. నాలుగు రోడ్ల కూడలి నుండి మెయిన్ రోడ్డు మీదుగా వెంకన్న ఆలయం వరకు విద్యుద్దీపాలతో అలంకరించారు. దేవాదాయశాఖ ఆద్వర్యంలో కొండవద్ద, శ్రీ వెంకటేశ్వర వర్తక సంఘం ఆద్వర్యంలో వెంకటేశ్వర థియేటర్ (జంక్షన్) వద్ద ప్రతి రోజు రెండు చోట్లా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసారు..


వద్దాది గిరిజాంబ గిరిపై వెలసియున్న వెంకటేశ్వర స్వామి ఆలయం

పూర్వపు విద్యార్థుల కలయిక


ఒకేచోట కలిసిన పూర్వపు విద్యార్థులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో 1992-93 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు వంది మంది 25సంవత్సరాలు తర్వాత ఒకేచోట కలుసుకోవడానికి ఆదివారం ఉదయం తిరుమల - తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం వేదికగా నిలిచింది. ఉద్యోగ రీత్యా లండన్, బెంగుళూరు, హైదరాబాద్, ఢిల్లీ, బొంబాయి ప్రాంతాలలో స్థిరపడిన వీరందరూ కలుసుకొని కుసుల ప్రశ్నలు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారివారి యోగక్షేమాలు, ఉద్యోగ రీత్యా ఎక్కడ ఉంటున్నది, పిల్లల చదువుల వంటి విషయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు దాసరి సన్యాసిరావు, జల్లి సత్తిబాబు, పదం రమేష్‌లు హఠాత్తుగా చనిపోవడంపై వారు విచారం వ్యక్తం చేసి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాఠశాలలో వారికి విద్య నేర్పిన గురువులతో కలిసి చిన్నప్పటి చిలిపిచేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. సుమారు 40 నుంచి 50 వయస్సు కలిగిన వీరందరూ తమతమ హోదాలను ప్రక్కన పెట్టి చిన్నపిల్లల వలే ఆడుతూ పాడుతూ సందడి చేశారు. చదువులు నేర్పిన గురువులు 20 మందికి పూర్వపు విద్యార్థులు ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి కాళ్లను నమస్కరించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిల గిరి, శ్రీనాధు సునీల్, శ్రీనాధు ప్రసాద్, పట్టా రాము, కొప్పాక ఫణి, శ్రీనాధు మణిమాల, జాగాని పద్మ, మధు స్మిత ఆద్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అందరికి తీపి గుర్తుగా జ్ఞాపికలు అందించారు.

ఘనంగా మోదకొండమ్మ అమ్మవారి పాదాల తీర్థం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలం ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో ఆదివారం మోదకొండమ్మ అమ్మవారి పాదాల తీర్థ మహోత్సవం ఘాట్‌రోడ్డు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి పాదాలకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ఘటాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ అధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. తీర్థంలో జిల్లాస్థాయి ఎడ్ల పందాలు, బైకు స్లో పోటీలు, ముగ్గులు పోటీలు ఏర్పాటు చేశారు. అనంతరం భారీగా మందుగుండు లైటింగు ఏర్పాటు చేసి డ్యాన్సు బేబీ డ్యాన్సు హంగామా, సినీ రికార్డింగు డ్యాన్సులతో తీర్థం ఘనంగా జరిగింది.


అమ్మవారికి ఘటాలు సమర్పిస్తున్న భక్తులు

పొలాలకి సిమెంట్ రోడ్డు నిర్మాణం


సిమెంట్ వేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల - కేజేపురం - దబ్బగుంట రహదారి మధ్యలో ఎర్రమ్మదేవి చెరువు నుంచి మోదమ్మ పాదాల వరకు ఆదివారం ఉదయం సర్పంచ్ పెంటకోట అప్పారావు ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటకోట అప్పారావు మాట్లాడుతూ సుమారు మూడు లక్షల రూపాయలతో 120 మీటర్ల సిమెంట్ రోడ్డును నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడం వలన ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడంపై ఆ ప్రాంత రైతులు యల్లపు శ్రీనివాసరావు, ఆదారి బాబ్జీ, బి.కోటేశ్వరరావు, ఎన్.సన్నిబాబు హర్షం వ్యక్తం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం మున్సిపాలిటీలో 27వ వార్డులో ఆదివారం సిసి రోడ్డు నిర్మాణానికి నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో సిసి రోడ్లు వేస్తున్నామన్నారు. ప్రతీ వార్డులో సిసి రోడ్లు నాణ్యతగా వేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నూకాంబిక గుడివద్ద షెల్టర్లు ప్రారంభం

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట శ్రీనూకాంబిక అమ్మవారి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బుద్దిరెడ్డి చిన్న, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన షెల్టర్లను ఆదివారం పరుచూరి భాస్కరరావు ప్రారంభించారు. ముందుగా అమ్మవారిని పరుచూరి భాస్కరరావు దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉగ్గిన రామారావు, తేగాడ సర్పంచ్ సూర్యనారాయణ, పరుచూరి యువసేన, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



చురుగ్గా గొలుగొండ రోడ్డు నిర్మాణం



నాతవరం, న్యూస్‌లీడర్: నాతవరం నుంచి గొలుగొండ మండలం జోగుంపేట రోడ్డు పనులు వేగవంతమయ్యాయి. మూడు నెలల కిందట తాండవ జలాశయం వద్ద కొండపై నుంచి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. పున:నిర్మాణ పథకంలో రూ.2.5 కోట్లు మంజూరైనట్టు అధికారులు తెలిపారు. కొండపై నుంచి కేవలం నాలుగు కిలో మీటర్లలో కేడీపేట ప్రధాన రోడ్డుకు చేరుకోవచ్చుననిచెబుతున్నారు. కిలో మీటరు వరకూ రోడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ఈ మార్గంలో బండరాళ్లు ఉండటంతో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇక్కడికి వచ్చి పరిస్థితిని గతంలో పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణం అత్యవసరమని, నాణ్యతా ప్రమాదాల విషయంలో రాజీ పడవద్దని మంత్రి సూచించారు. రెండు వరుసల్లో రోడ్లు నిర్మాణం చేస్తూ ఒక వైపు రక్షణ గోడ నిర్మాణం చేస్తున్నట్లు డిఈ వేణుగోపాల్ తెలిపారు.

ఘనంగా పడమటమ్మ తీర్థ మహోత్సవం

కశింకోట, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం కశింకోట పొలాల్లో భారతీయ పెట్రోల్ బంకు సమీపంలో పడమటమ్మ తీర్థ మహోత్సవం మొదటిసారిగా ఆదివారం ఘనంగా జరిగింది. ఈ తీర్థ మహోత్సవానికి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ నిర్వాహకులు కండువా వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు సహకారంతో నిర్మించిన వంటగదులను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం కశింకోట నూకాంబిక అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకొన్నారు. కొత్త అమావాస్య జాతరకు స్థానికులు సహకారాలు అందించాలన్నారు. ఈ మహోత్సవంలో సిదిరెడ్డి శ్రీనివాసరావు, మళ్ల సురేంద్ర, కాండ్రేగుల సతీష్, వేగి వెంకటరావు, ఉత్సవ కమిటీ సభ్యుడు గొంతిన గోపీ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పీలా

జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు బుచ్చెంపేట విద్యార్థి

రోలుగుంట, న్యూస్‌లీడర్:
మండలంలోని బుచ్చెంపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి మానేపల్లి సత్యనారాయణస్వామి రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 13 జిల్లాల నుంచి 349 ప్రాజెక్టు నమూనాల్లో 37 ఎంపిక చేశారు. ఇందులో విశాఖజిల్లా నుంచి ఐదు నమూనాలను ఎంపిక చేశారు. అందులో బుచ్చెంపేట విద్యార్థి కూడా ఉంది. పీఎస్ ఉపాధ్యాయుడు కె.సత్యదేవ్ సూచనంతో చల్లదనం ఇచ్చే పరికరాన్ని సత్యనారాయణ రూపొందించారు. తన ఇంటిలోనే రూ.1200 ఖరీదు ఏసీ ఏసి కండీషనర్ నమూనా తయారు చేసి విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఈ నమూనా న్యాయనిర్ణేతలకు ఆకట్టుకొని జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఏప్రిల్‌లో డిల్లీలో ప్రదర్శన నిర్వహించనున్నారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థి

నర్సీపట్నంలో ట్రాన్స్‌పార్మర్‌ల మరమ్మత్తు కేంద్రం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలోనే సుమారు రూ.60లక్షల వ్యయంతో ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తు కేంద్రం నిర్మాణం దాదాపుగా పూర్తికావచ్చింది. ఒకట్రెండు నెలల్లో ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తామని అధికారులు అంటున్నారు. ఇంత వరకు నర్సీపట్నం డివిజన్ పరిధిలో అన్ని సెక్షన్‌లకు చెందిన ట్రాన్స్‌పార్మర్‌లను మరమ్మత్తుల నిమిత్తం విశాఖపట్నం తరలించాల్సి వస్తుంది. నర్సీపట్నం డివిజన్‌కు ప్రత్యేకంగా మంజూరైన కేంద్రం పని చేయడం ప్రారంభిస్తే తక్కువ సమయంలో డివిజన్ పరిధిలో గల ట్రాన్స్‌పార్మర్‌లను మరమ్మత్తులు చేయవచ్చు.




ప్రత్యేక పంచాయతీ కావాలని వినతి

గొలుగొండ, న్యూస్‌లీడర్:
ప్రత్యేక పంచాయితీ కావాలంటూ శివారు గ్రామాలైన అనంతసాగరం చిన్నియ్యపాలెం గ్రామస్తులు తమ సర్పంచ్ కార్యదర్శులకు వినతి పత్రాన్ని అందజేశారు. కొత్త పంచాయితీల ఏర్పాటులో భాగంగా మండలంలో కొత్త మల్లంపేట పంచాయితీ శివారు గ్రామాలైన చిన్నయ్యపాలెం అనంతసాగరం గ్రామాలకు చెందిన ప్రజలు తమకు ప్రత్యేక పంచాయతీ కావాలంటూ శనివారం స్థానిక సర్పంచ్ కార్యదర్శులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ రెండు గ్రామాల్లో సుమారుగా 1000 మంది ఓటర్లు ఉన్నారు. పంచాయతీ ల్లో పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు తమ రెండు గ్రామాలకు ఉన్నాయని, కావున తమకు ప్రత్యేక పంచాయత ఏర్పటు చేయవలసిందిగా కోరుతున్నామని గ్రామస్తులు తెలిపారు. దీనికి సంబంధించి రెండు గ్రామాల ప్రజలు కలసి తీర్మానించుకున్న వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పూర్ణచంద్రరావు, సర్పంచ్ కె. రాజులమ్మ, గ్రామ పెద్దలు చిటికెల సాంబమూర్తి, చింతల వెంకటరమణ, సింగంపల్లి నాయుదు తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు కోసం వినతి పత్రం గ్రామస్థులు

బొజ్జన్న కొండను సందర్శించిన బౌద్ధ బిక్షువులు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
బర్మా నుంచి బౌద్ధ బిక్షువులు ఆశీన్‌కుమరా, ఆశీన్ ఇసారియా, ఆశీన్ ఖేమా ఆదివారం మండలంలోని బొజ్జనకొండను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఎంతో ప్రతిష్ఠత ఉందని, పురాతన ఆనవాళ్లు కలిగిన దేశమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇటువంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతమైన జిల్లాలోనే అతి పెద్ద పర్యాటక కేంద్రంగా చేయాల్సిన కేంద్రాన్ని అసలు పట్టించుకోకుండా ఉండడమేమిటని, కనీసం బౌద్ధ బిక్షువులు వచ్చినపుడు సరైన సౌకర్యాల్లేవన్నారు. పర్యాటకులు వచ్చినపుడు రహదారి గుండా వెళ్లడానికి జంగిల్ క్లియరెన్స్ చేయాలన్నారు. కొండకు వచ్చే పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. క్రీస్తు పూర్వంనకు ముందు అశోకుడు కాలం నాటి చంద్రగుప్తుడు కాలంనాటి బౌద్ధుని అవశేషాలతో నిండి ఉన్న బొజన్నకొండను నిర్లక్ష్యం వహించడం అంటే స్థానిక బొజ్జనకొండపై అధికారులకు అవగాహన లేకపోవడమేనన్నారు. కేంద్రం పేరుతో ఎక్కడెక్కడో డబ్బులు ఖర్చుచేస్తున్నారు కాని ఇటువంటి బౌద్ధ క్షేత్రాలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఇక్కడ పురాతన ఆనవాళ్లు కలిగిన బొజ్జన కొండకు భద్రత లోపాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా మహాబోధ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బోరా వేణుగోపాల్ గౌతమ్, అధ్యక్షులు గున్నంపూడి బాబులు, రిటైర్డు ఎస్ఐ మొల్లి గంగాధరరావు, సిద్ధార్థ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్లా నాగభూషణ, వీర్ల వెంకటరావు, ఆర్.రామకృష్ణ, మద్దిల బాబూరావు పాల్గొన్నారు.


బొజ్జనకొండను దర్శించుకున్న బౌద్ధ బిక్షువులు

సాంకేతిక పరిజ్ఞానం అలవరుచుకోవాలి: సీఎం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ప్రపంచం అత్యంత వేగంతో సాంకేతిక పరిజ్ఞానం మారిపోతుందని, విద్యార్థులు ఈ నూతన సాంకేతికపై అవగాహన, అనువర్తనాలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యార్థులకు తెలియజేశారు. నగరంలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఒకటిగా ఉన్న దైట్ కళాశాలలో ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దైట్ విద్యార్థులతో రేపటి టెక్నాలజీ సదస్సుపై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రపంచ ం సాంకేతిక - ఆర్థికాభివృద్ధి అవకాశాలను వేదిక అని విద్యార్థులు పరిశోధనాత్మక విద్యనభ్యసించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుటకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తద్వారా ప్రజలకు మరింత సులభంగా సేవలందించగలుగుతామని తెలిపారు. విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ డాక్టర్ కె. రామారావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. ప్రభాకరరావు, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ప్రసన్నకుమార్, డిప్లమో కో-ఆర్డినేటర్ రోహిణీకుమార్, వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు